# కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

గురువారం 11 జనవరి 2024 | 11పేజీలు




## కొండగట్టు హుండీలెక్కింపులో దొంగతనం



**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం హుండీలెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. హుండీలెక్కింపులో లడ్డుతయారు కేంద్రంలో పనిచేసే ఉద్యోగి 11 వేల రూపాయలు దొంగలిస్తు పట్టు పడ్డారు. ఆలయ అధికారులు పోలీసులకు సమాచారం అందించగా అక్కడికి చేరుకున్నపోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు.

# కోరుట్ల బల్దియా హస్తగతం కానుందా..?




- కారు దిగుతున్న కౌన్సిలర్లు
- వరుస పార్టీ మార్పులతో మారుతున్న బలాబలాలు
- కారు పార్టీ పట్టు నిలబెట్టుకుంటుందా
- బల్దియా 'హస్తగతం' అవుతుందా...?

**సూర్య కోరుట్ల టౌన్**

కోరుట్ల బల్దియా వ్యవహారం రసవత్తరంగా మారుతుంది. అసెంబ్లీ ఎన్నికలలో అనూహ్యంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం దక్కించుకోవడంతో మున్సిపాలిటీలలో రాజకీయాలు జోరందుకున్నాయి. అధికారపార్టీ వెంట నడిస్తేనే ఫలితం ఉంటుందన్న అంచనాల క్రమంలో ఒక్కొక్కరుగా కౌన్సిలర్లు కారు దిగి చేయి కలిపేందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో కోరుట్ల బల్దియాలో చోటుచేసుకుంటున్న వరుస పార్టీ మార్పులు ఆసక్తికరంగా మారాయి. వివరాల్లోకి వెళితే కోరుట్ల మున్సిపాలిటీలో మొత్తం 33 స్థానాలకుగానూ బిఆర్ఎస్ 21, కాంగ్రెస్ 02, బిజెపి 05 మరియు ఇతరులు 05 స్థానాలలో విజయం సాధించారు. ఈ మేరకు బిసి మహిళ రిజర్వేషన్ గల చైర్మన్ స్థానానికి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అన్నం అనీల్ సతీమణి లావణ్య చైర్ పర్సన్ పదవిని దక్కించుకున్నారు. గత ప్రభుత్వంలో అధికార పార్టీగా బిఆర్ఎస్ ఉండడంతో బల్దియాలో ఎలాంటి అసమ్మతి వినిపించలేదు. అయితే తాజా ఎన్నికల ఫలితాలు వెలువడిన క్రమంలో అధికార కాంగ్రెస్ వైపు కౌన్సిలర్ల చూపులు పెరిగిపోయాయి. ఈ క్రమంలో ఇప్పటికే మున్సిపల్ వైస్ ఛైర్మన్ సహా పలువురు (మిగతా 2లో)



# గ్రామాల అభివృద్ధికి కంకణబద్ధులై ఉంటాం

- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనులు
- నిజాయితీ గూడెంలో నూతన గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవం
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

**సూర్య - మానకొండూర్ :**

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కంకణ బద్ధులై రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగిస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. బుధవారం మానకొండూర్ మండలంలోని గంగిపల్లి, కొండపల్కల, నిజాయితీ గూడెం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తో కలిసి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.





గంగిపల్లిలో గ్రామ పంచాయతీ నిధుల ద్వారా 6 లక్షల వ్యయంతో నిర్మించిన బస్ షెల్టర్లు, 4 లక్షలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను, కరీంనగర్-మానకొండూర్- చెంజర్ల- గంగిపల్లి- కొండపల్కల మధ్య ఉదయం సాయంత్రం నడవనున్న ఆర్టీసీ బస్సును కొండపల్కల గ్రామంలో ప్రారంభించారు. అనంతరం అదే బస్సులో మంత్రి గంగిపల్లి వరకు ప్రయాణించారు. నిజాయితీ గూడెం గ్రామంలో 23 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని మానకొండూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో (మిగతా 2లో)


## సో అండ్ రీప్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్

ప్లాట్ నెం. 139 a/a, ఎమ్మెల్యే కాలనీ,
బంజారా హిల్స్, రోడ్ నెం 12,
హైదరాబాద్- 500034

**పబ్లిక్ నోటీస్**

11 జనవరి, 2024

సోవ్ అండ్ రీప్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ మరియు కోషర్ క్లైమేట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల సహకారంతో తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లా రైతులకు "మెరుగైన వరి సాగు పద్ధతుల ద్వారా సేవలను అందంచనున్నది.ప్రాజెక్టు యాజమాన్యం ఈ ప్రాజెక్టు (RVPA-01 Improved Agric""ulture Practices for Rice Cultivation in India)ను, గోల్డ్ స్టాండర్డ్ (Gold Standard) (PoA-Improved Agricultural Practices for Rice Cultivation in India)కు అనుసంధానంగా నమోదు చేయనున్నారు. సాంప్రదాయక వరి సాగుకు భిన్నంగా ప్రత్యామ్నాయ తడి-పొడి (AWD) విధానంతో మెరుగైన నీటి వినియోగం మరియు కర్బన ఆధారిత ఉద్ధగారాలను తగ్గించడం, నేల సారం పెంపొందించటం ఈ ప్రాజెక్టు యొక్క ప్రధాన లక్ష్యం.ఈ విధానంలో జీరో టిల్లేజ్, పరిమితంగా దున్నడం, నేలను కప్పి ఉంచడం (మల్చింగ్), మెరుగైన సాగు పద్ధతులను అవలంభించడం మరియు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించడం వంటి పద్ధతులు పాటించబడుతాయి వీటితో పాటు ఈ ప్రాజెక్ట్ వివిధ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు (SDGs) సహకారం అందించనుంది. గోల్డ్ స్టాండర్డ్ ప్రమాణాలను అనుసరించి సోవ్ అండ్ రీప్ మరియు కోషర్ క్లైమేట్ సంస్థల వారు ఈ కార్బన్ ప్రాజెక్టును చేపడుతున్నాయి. ఈ ప్రక్రియలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణకై (పబ్లిక్ మీటింగ్) తేది: **14.02.2024** ఉదయం 10:30 గంటలకు జగిత్యాల జిల్లా, వెల్గటూర్ మండలం, వెల్గటూర్ రైతు వేదిక వద్ద సమావేశాన్ని నిర్వహించనున్నారు. కావున రైతు మిత్రులు, వ్యవసాయ సంబంధిత మరియు ఆసక్తి కలవారందరు ఈ సమావేశానికి హాజరు కాగలరని పిలుపునిచ్చారు. ప్రాజెక్ట్ కార్యాచరణపై ఏవైనా స్పష్టీకరణ కోసం దయచేసి దిగువ తెలిపిన మా ప్రతినిధిని సంప్రదించగలరు. ఈ సమావేశానికి వ్యక్తిగతంగా హాజరు కాలేనివారు తమ అభిప్రాయాలను/సూచనలను దిగువ తెలిపిన ఈ-మెయిల్ ద్వారా పంపవచ్చని కూడా గమనించగలరు.

**సంప్రదించగల వివరాలు:**

పేరు: ఎన్ మురళీధర్, సంస్థ: సో అండ్ రీప్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్, ఫోన్: 91- 9866204353

ఈ-మెయిల్: murali@sowandreap.in, www.sowandreap.in

# కోరుట్ల ఎమ్మెల్యే పై అసత్య ప్రచారాలు మానుకోవాలి

**సూర్య, మెట్ పల్లి**

కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పై అసత్య ప్రచారాలు మానుకోవాలని మున్సిపల్ చైర్మన్ రణవేణి సుజాత సత్యనారాయణ తెలిపారు.బుధవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మంగళవారము రోజున ప్రతిపక్ష పార్టీ నాయకులు కార్మికులకు జీతాలు ఇవ్వట్లేదని మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. అలాగే కొన్ని ఆరోపణలు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పై చేయడాన్ని ఖండించారు. ప్రస్తుతం ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని వారు ఆలోచించుకోవాలని అన్నారు. జీతాలు ఇవ్వడానికి ముందు మున్సిపల్ అధికారులు ఎన్నికల విధుల్లో పాల్గొని కార్యాలయ పనులకు హాజరు కాలేకపోవడం వల్ల ఆలస్యం జరిగిందని తెలిపారు. కార్యాలయంలో అధికారులు ఇతర పనుల ఒత్తిడితో అందుబాటులో లేకపోవడం తో కార్మికుల జీతాలు ఆగిపోయాయని, ఇప్పుడు కూడా ప్రజా పాలన దరఖాస్తుల డేటా ఆన్లైన్ చేయడం జరుగుతున్నందున మున్సిపల్ కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడం ఆలస్యం జరిగిందని అన్నారు.దీనిని అలుసుగా తీసుకోని ప్రతిపక్షాలు కార్మికులను రెచ్చగొట్టడం, సరైన



పద్ధతి కాదని తెలిపారు. ఈ ధర్నాలో పాల్గొన్న నాయకులు నిన్నటిదాకా మా పార్టీలో ఉండి ఇప్పుడు వేరే పార్టీలో చేరి రెచ్చగొట్టే మాటలు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ పై ఆరోపణలు చేయడం సబబు కాదని, దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావుపై ఖాదీ బోర్డు నుండి దుకాణ సముదాయాలపై ఆరోపణ చేయడం తగదని, దీనిపై అధికారులు ఎప్పటికప్పుడు వారి విధులు వారు నిర్వహిస్తు పర్యవేక్షణ చేస్తున్నారని , దీనిలో అక్రమాలు ఏమి జరగలేదని అన్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే మున్సిపల్ సొమ్ముతో వాహనాలలో డీజిల్ పోయించుకున్నారని ఆరోపణ చేయడం ప్రతిపక్ష నాయకులు దిగజారుడు తనానికి నిదర్శనం అని అన్నారు. ఎమ్మెల్యే ఎప్పుడు ఎదుటి వారికి సహాయం చేసే వ్యక్తి కాని అక్రమాలు చేసే వ్యక్తి కాదని, దీనిని ప్రజలు గ్రహిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే అప్పటి ఎమ్మెల్యే ఖాదీ బోర్డు చైర్మన్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ప్రజలకు అన్ని రకాల వెజ్, నాన్ వెజ్ మార్కెట్ లను అందుబాటులో ఉండాలని ఆలోచించి కాది స్థలాన్ని మున్సిపల్ నూతన మార్కెట్ కోసం లీజుకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ లీజు నూ కూడా సంవత్సరానికి పదిహేను లక్షల చొప్పున ఖాదీ బోర్డుకు ఇవ్వాలని, దీనిని రెండున్నర సంవత్సరాలకు లీజు డబ్బులు మున్సిపల్ వారు ఖాదీ బోర్డు కు, ఇవ్వడం లేదని కానీ, ప్రతిపక్ష%శీ% వారు కానీ, వారి దగ్గర నుండి డబ్బులు రాబడతాలేరని ఆరోపణ చేయడం తగదని మరోసారి ఇటువంటి అసత్య ఆరోపణలు చేస్తే వారికి తగిన బుద్ధి చెబుతామని అన్నారు. ఈ విషయమై గతంలోనె మున్సిపల్ కమిషనర్ కూడా వారి ముందు ఈ ఆరోపణను ఖండించారని ఇది కూడా వారికి తెలుసని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, కౌన్సిలర్ బుచ్చిరెడ్డి, అంగడి పురుషోత్తం, బంగారుకాళ్ళ కిషోర్, లంకగంగాధర్, మోరపు గంగాధర్, మన్నేఖాన్, ఎనుగందుల శ్రీనివాస్ గౌడ్, రాజారాం, శ్రీనివాస్, భీమనాతి సత్యనారాయణ, హనుమాండ్లు, జియా తదితర నాయకులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ ,పెన్షనర్స్ సమాజ మార్గదర్శకులు

**-జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల 03**



సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్లు సమా జానికి మార్గదర్శకులని జగి త్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను తెలంగాణ పెన్షనర్స్ అస్సోసియేషన్, తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అస్సోసియేషన్ల జిల్లా ప్రతినిధులు ఆ సంఘాల రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్ఛంలు అందించి సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెన్షనర్ల ,సీనియర్ సిటీజేన్స్ సమస్యల పరిష్కారానికి,పాత పెన్షన్ పునరుద్ధరణ కు కృషి చేస్తామన్నారు.వయోవృద్ధుల చట్టంను బీఆర్ఎస్.ప్రభుత్వం పలు ప్రయోజనకర సవరణలు చేసిందని, పెన్షనర్లకు, ఉద్యోగులకు మొదటి పీఆర్సీ 43 శాతం పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. వయోవృద్ధులకు,పదవీ విరమణ చెందిన ప్రభుత్వ పెన్షనర్ల కు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంరక్షణ చట్టం మేరకు అందిస్తున్న సేవలను, తల్లిదండ్రుల ఫిర్యాదుల మేరకు నిరాదరణకు గురిచేస్తున్న పిల్లలకు వారి కార్యాలయం కౌన్సెలింగ్ కేంద్రంలో కౌన్సెలింగ్ చేస్తుండడంతో తిరిగి తమ తల్లిదండ్రులను ఆ పిల్లలు అక్కున చేర్చుకోవడాన్ని ,అనాథ వృద్ధులను అనాథ ఆశ్రమాల్లో చేర్పించడం వంటి కార్యక్రమాలను చేస్తున్న జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ డివిజన్ల లో పని చేస్తున్న అస్సోసియేషన్ ప్రతినిధులను ,రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణా రెడ్డి అస్సోసియేషన్ కు అందిస్తున్న సహకారాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పెన్సనర్స్ సెంట్రల్ అస్సోసియేషన్,తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అస్సోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు రిటైర్డు జిల్లా సహకార అధికారి బొల్లం విజయ్, రిటైర్డు తహశీల్దార్ పి.హన్మంత రెడ్డి,మున్సిపల్ డ్రైవర్స్ మాజీ జిల్లా అధ్యక్షుడు ఎండి.యాకూబ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి రిటైర్డు జిల్లా ఫారెస్ట్ అధికారి పూసాల అశోక్ రావు,కోశాధికారి వెలుముల ప్రకాష్ రావు, సంయుక్త కార్యదర్శి కొయ్యడ సత్యనారాయణ, జీ.రాజ్ గోపాల్ చారి, సీనియర్ సిటీజేన్స్ పట్టణ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది సతీష్ రాజు, కార్యదర్శి కిషన్ ,కోశాధికారి సింగం గంగాదర్ ,ఉపాధ్యక్షులు ఎం.డి.ఎక్బాల్ సయ్యద్ యూసుఫ్, హన్మాండ్లు, గంగారాం, పుత్రయ్య, సురేందర్, ,సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్ల అస్సోసియేషన్స్ జిల్లా, డివిజన్, మండలాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య, కోరుట్ల టౌన్**



పట్టణంలో ఇటీవల మృతిచెందిన బోగ మార్కండేయ, మామిడిపెల్లి రాజనర్సమ్మ కుటుంబాలను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బుధవారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షుడు అన్నం అనీల్, దారిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో కుక్కల బెడద

**- పట్టించుకోని అధికారులు**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలో కుక్కల బెడద రోజురోజుకు ఎక్కువవుతుంది. పట్టణ వీధుల్లో గుంపులు గుంపులుగా తిరుగుతున్న కుక్కలు అదను చూసి ప్రజలపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల దుర్గ కస్రీ పాయింట్, విద్యానగర్, కృష్ణ నగర్ బైపాస్, దేవి శ్రీ గార్డెన్, వీక్లి బజార్, ప్రాంతాల్లో వచ్చిపోయే వారిపై కుక్కలు దాడులు చేస్తున్నా యని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు కుక్కలను అరికట్టడంలో విఫలం అవుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ ప్రాంతాల్లో ఎక్కువగా పాఠశాలల విద్యార్థులు రాకపోకలు సాగిస్తూ ఉంటారని వారి పై కుక్కలు దాడి చేసే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల పురాణిపేట లో కుక్కలు దాడి చేసి ముగ్గురిని గాయపరిచాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా గోదా రంగనాథుల కళ్యాణం

**సూర్య, మెట్ పల్లి**



పట్టణంలోని బోయవాడలో గల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో బుధవారం గోదా రంగనాథ కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు మాట్లాడుతూ తిరుప్పావై ధరూర్ మాస మహోత్సవంలో భాగంగా గోదా రంగనాధుల కళ్యాణం నిర్వహించామని తెలిపారు.ఈ కళ్యాణ మహోత్సవానికి పట్టణంలోని మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు పర్రే నరసయ్య, ఆర్మూర్ నరేందర్, తోపారం నాగయ్య, ప్రోహర్ హేమచందర్, పురుషోత్తం లవకుమార్, తోపార రాజేందర్, అర్మూర్పోచయ్య, లోకేష్,నవీన్,తదితరులు పాల్గొన్నారు

## కలెక్టరేట్ ఎదుట గృహ లక్ష్మి లబ్దిదారుల ధర్నా

**సూర్య జగిత్యాల టౌన్**



గత ప్రభుత్వం చేపట్టిన గృహ లక్ష్మి పథకంలో మంజూరిచ్చిన లబ్దిదారులు జగిత్యాల కలెక్టరేట్ ఎదుట బుధవారం ఆందోళనకు దిగారు. తమకు పథకం మంజూరిచ్చి ఇప్పుడు ఆ పథకం రద్దు చేస్తామని ప్రభుత్వం ప్రకటించటంతో ఆందోళన చెందుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు..వారితోపాటు భారాస నాయకలు కూడా ఆందోళనలో పాల్గొన్నారు. దళిత బంధు కూడా రద్దు చేయటం సరికాదని పాత పథకాలను అలాగే కొనసాగించాలని లబ్దిదారులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నాలో జగిత్యాల మున్సిపల్ ఇంచార్జి చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు సమిండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య జగిత్యాల

## అంగన్వాడీ టీచర్లు సమయపాలన పాటించాలి

**- జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్**

**సూర్య జగిత్యాల**



అంగన్వాడీ టీచర్లు సమయ పాలన పాటించాలని జగిత్యాల జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్ అన్నారు. బుధవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు జగిత్యాల పరిధిలోని జగిత్యాల పట్టణం, అర్బన్, జగిత్యాల రూరల్, మేడిపల్లి, రాయికల్ మండలంలోని అంగన్వాడి టీచర్లకు ఎల్.జి గార్డెన్ లో ప్రాజెక్టు స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రములలో ప్రీ-స్కూల్ విద్య సక్రమంగా షెడ్యూల్ ప్రకారం అందించాలని, ప్రీస్కూల్ పిల్లల హాజరు పెంచాలన్నారు. పిల్లలకు, తల్లులకు పోషకాహారము సక్రమంగా అందించాలని సూచించారు. ప్రతినెల పిల్లలందరి పెరుగుదలపై పర్యవేక్షణ చేయాలని, గ్రోత్ మానిటరింగ్ చేయాలని ముఖ్యముగా లోప పోషణతో ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోని పిల్లలలోని లోప పోషణ నివారణకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని వీరలక్ష్మి, సూపర్వైజర్లు జి.జానకి, ఎస్.స్వరూపరాణి , భాగ్యలక్ష్మి,, లావణ్య, రాధ, పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ వి.మధు బ్లాక్ కోఆర్డినేటర్ ఎం.శ్రీధర్, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణంలోకి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను బుధవారము పట్టుకున్నట్లు ఎస్.ఐ చిరంజీవి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మెట్ పల్లి మండలం మెట్లచిట్టపూర్ గ్రామం నుండి మెట్ పల్లి కి అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తెలిపారు. అనంతరం వాటిపై కేసు నమోదు చేశామని అన్నారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని అని హెచ్చరించారు.

## జాతీయస్థాయి క్రాస్ కంట్రీ పరుగు పందెం పోటీలకు ఎంపిక

**సూర్య ఎండపల్లి**



మండల కేంద్రం నికి చెందిన సబ్బ మనుష, జాతీయస్థాయి అథ్లెటిక్స్ క్రాస్ కంటి పోటీలకు ఎంపికైనట్లు జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఏలెటీ ముత్తయ్య రెడ్డి, కోశాధికారి బైకని కొమరయ్య ,తెలిపారు మనీషా డిసెంబర్ 23 కామారెడ్డి లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో సీనియర్ విభాగంలో అత్యంత మంచి ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జగిత్యాల జిల్లా తరఫున పాల్గొని విశేష ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి క్రాస్ కంట్రీ పోటీలకు ఎంపిక కావడం జరిగింది ఈ నెల 15వ తేదీన బీహార్ రాష్ట్రంలోని గయాలో జరిగే జాతీయస్థాయి పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున పాల్గొంటుంది .ఈ సందర్భంగా మనీషను అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి ,కోశాధికారి బైకని కొమురయ్య ,వైస్ ప్రెసిడెంట్ అంజయ్య, వాలిబాల్ అసోసియేషన్ కార్యదర్శి మారేపల్లి కృష్ణారెడ్డి ,శ్రీనివాసరెడ్డి ,గ్రామస్తులు అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక

**సూర్య జగిత్యాల టౌన్**



ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం జగిత్యాల పట్టణంలోని ఇందిరాభవన్ లో బీర్పూర్ మండలానికి చెందిన పూడూర్ రవీందర్ , కొమ్ము వేణు , బిఅరెస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేష్ , తోట శ్రీనివాస్ , బీర్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు శంకర్ తదితర నాయకులు ఉన్నారు.

# హిందువుల ఆరాధ్య దైవం శ్రీరామచంద్రుడు.

**- పురోహితులు సువర్ణ రాజేందర్ శర్మ**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

యావత్ భారత దేశ హిందువుల ఆరాధ్య దైవము శ్రీరామచంద్రుడని, ఐదు శతాబ్దాల హిందువుల కల నెరవేరడం మన అదృష్టమని పురోహితులు సువర్ణ రాజేందర్ శర్మ అన్నారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మడిపల్లి కాలనీ గ్రామంలో ని ఆంజనేయస్వామి ఆలయంలో గ్రామ పురోహితులు సువర్ణ రాజేందర్ శర్మ ఆధ్వర్యంలో అయోధ్య రాములోరి అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామములోని మహిళలందరూ మంగళ హారతులతో ఆలయం వద్దకు చేరుకొని సీత రాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితులు సువర్ణ రాజేందర్ శర్మ అయోధ్య రాములవారి అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించగా అక్షంతలను విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గ్రామంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పురోహితులు సువర్ణ రాజేందర్



శర్మ మాట్లాడుతూ ప్రపంచంలోని కోట్లాది హిందువుల కలను సాకారం చేస్తూ శ్రీరామ జన్మభూమి అయోధ్యలో భవ్యమైన ఆలయ నిర్మాణం పూర్తయి జనవరి 22న మందిర ప్రారంభమవుతున్న సందర్భంగా ప్రాణ ప్రతిష్ట సమయంలో ప్రతి ఇంటిలో అందరూ పూజలు చేసుకోవాలన్నారు. ప్రతి దేవాలయంలో గంటనాధము చేస్తూ సాయంత్రం ప్రతి ఇంటిలో దీపాలు వెలిగించాలని, అక్షింతలు హిందువులకు పరమ పవిత్రమైనవి పూజలో ఉపయోగించిన అక్షింతలు కావున భక్తులంతా తమ నెత్తిన చల్లుకుని దైవానుగ్రహం పొందినట్లు భావించాలన్నారు. ప్రపంచంలోని కోట్లాది హిందువుల కలలను సాకారం చేస్తూ శ్రీరామ జన్మభూమి అయోధ్యలో భవ్యమైన బాల రాముని నిర్మాణం చేయడం ఈ చరిత్ర మరిచిపోనిదన్నారు. హిందువులు ఎన్నో కష్టనష్టాలు కోర్చి ప్రాణాలర్పించారన్నారు. భారత అత్యున్నత న్యాయస్థానం తీర్పుతో ఎట్టకేలకు మందిర నిర్మాణానికి ఆ రామచంద్రుని ఆశీస్సులతోనే మార్గం సుగమమైందన్నారు. భక్తుల భజనలతో, రామ నామ స్మరణతో మడిపల్లి కాలనీ మారు మ్రోగింది. ఈ కార్యక్రమంలో తీగల నాగరాజు, లక్ష్మణ చారి, ఓంకార్, కల్వల శ్రీనివాస్, పురం శ్రీనివాస్, నేరెళ్ల పెద్ద స్వామి, మారుపాక సతీష్, రంగయ్య, ప్రశాంత్ ,కిరణ్, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నిప్పంటుకొని పూరి గుడిసె దగ్ధం

**- ప్రమాదంలో రూ 5 లక్షల ఆస్తి నష్టం.**

**-పరామర్శించిన మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ప్రమాదవశాత్తు నిప్పంటుకొని పూరి గుడిసె దగ్ధమైన సంఘటన కాల్వ శ్రీరాంపూర్ మండలం తారుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బుధవారం తారుపల్లి గ్రామానికి చెందిన దోబిల మొగిలికి చెందిన పూరి గుడిసె ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుని పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో విలువైన సామాగ్రి తో పాటు, టేకు దుంగలు, రెండు బైకులు పూర్తిగా దగ్ధమయ్యాయి.గుడిసెలో ఉన్న గేదె, గేదె పిల్లకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు 5 లక్షల ఆస్తి నష్టం జరిగినట్టు ఇంటి యజమాని మొగిలి తెలిపారు .సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబాన్ని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, ఆర్ ఐ నరసింగం లు పరామర్శించారు. ప్రమాదానికి గల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు నిప్పంటుకొని గుడిసెలో ఉన్న విలువైన వస్తువులతో పాటు రెండు బైకులు పూర్తిగా కాలిపోయాయని, ప్రమాదం జరిగినప్పుడు గుడిసెలో ఉన్న గేదెలకు తీవ్ర గాయాలయ్యా యన్నారు. ప్రమాదవశాత్తు నిప్పంటుకొని ఇంటిలోని పూర్తి సామాగ్రి కాలిపోవడం దురదృష్టకరమన్నారు. పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు దృష్టికి తీసుకువెళ్లి నష్టపరిహారాన్ని అందిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, సకినపల్లి స్వామి, దోబిల మోహన్ రావు,దోబిల మల్లయ్య, అంజన్న తదితరులు ఉన్నారు.

## సింగరేణి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి నూతన సంవత్సర(2024) క్యాలెండర్ ను ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు, ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు లు బుధవారం జీఎం కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీఎంలు నరేంద్ర సుధాకరరావు, కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ క్యాలెండర్ లను ఆర్జీ-3 మరియు ఏపీఏ ఏరియా లోని అన్ని గనులు, డిపార్ట్ మెంట్స్ కార్యాలయాల్లో పని చేయు అధికారులకు, ఉద్యోగులకు అందజేయబడునని తెలిపారు. సింగరేణి సంస్థ సాధించిన అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ పచ్చదనం, ఉద్యోగుల సంక్షేమం, సింగరేణిలో ఉన్నటువంటి అత్యాధునిక యంత్రాల ఫోటోలతో రూపొందించిన క్యాలెండర్ ద్వారా మన సంస్థ సాధిస్తున్న అభివృద్ధి ప్రతి ఒక్కరికి తెలిసేలా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం గుంజపడుగు రఘుపతి, ఏరియా ఇంజనీర్ పాలపర్తి ఎలీషా, ఫైనాన్స్ ఏజీఎం పీ.శ్రీనివాసులు, ఏరియా సర్వే అధికారి జైనుల్లా బద్దిన్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, పర్యావరణ అధికారి పీ.రాజరెడ్డి, నాణ్యత అధికారి బీ.వి. సత్య నారాయణ, లతో పాటు ఇతర విభాగాల అధిపతులు,అధికారులు ,ఉద్యోగులు పాల్గొన్నారు.



## బొగ్గు గనుల్లో విద్యుత్ రక్షణ నిర్వహణ, భద్రత పై సమీక్ష

**సూర్య-గోదావరిఖని**



సింగరేణి బొగ్గు గనుల్లో విద్యుత్ కు సంబంధించిన రక్షణ, నిర్వహణ, భద్రత చర్యలపై బుధవారం ఇక్కడ సింగరేణి ఆర్జీ-1 ఏరియా జిఎం కార్యాలయంలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మైన్స్ సేఫ్టీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (ఎలక్ట్రికల్) అజయ్ సింగ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధులు నిర్వహించే సమయంలో విద్యుత్ మెరుపుల నుండి బారిన పడి అనారోగ్యాలకు, ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై పలు సూచనలు చేశారు. ఎర్తింగ్ యొక్క ప్రాముఖ్యత, లోటో సిస్టం యొక్క ఆవశ్యకత గురించి వివరిస్తూ విద్యుత్ ప్రమాదాల పట్ల నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్ కు సంబందించిన రక్షణ చర్యలు, ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్జీ-1, 2, 3 జిఎం లు చింతల శ్రీనివాస్, ఎల్.వి.సూర్యనారాయణ, జిఎం(ఈఅండ్ఎం) వర్క్ షాప్స్ ఫిడ్జాడ్, జిఎం (ఈఅండ్ఎం) స్టోర్స్ శేషు కుమార్, రామగుండం రీజియన్ సేఫ్టీ జిఎం సాంబయ్య, ఎస్ఓటు జిఎం రామ్ మోహన్, ఇతర అధికారులు రామ్మూర్తి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పథకాలు సాధించిన క్రీసెంట్ విద్యార్థులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

బి.మ్.ఆర్ మార్షల్ ఆర్ట్స్ పెద్దపెల్లి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే కుంగ్ ఫు పోటీలలో కాల్వ శ్రీరాంపూర్ క్రీసెంట్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి పథకాలు సాధించారు. డ్రాగన్ కుంగ్ ఫు గ్రాండ్ మాస్టర్ మరియు వ్యవస్థాపకుడు కొండిల్ల సదానందం శిక్షణలో ఆరితేరిన క్రిసెంట్ ఉన్నత పాఠశాలలోని శ్రీరాంపూర్ విద్యార్థులు బ్లాక్ బెల్ట్ లు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో జరిగిన అభినందన కార్యక్రమానికి కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై శ్రీనివాస్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.బ్లాక్ బెల్ట్ లు సాధించిన నూనేటి అభినవ్, రామోజీ సూర్య తేజ, రామ్ తేజ, విట్టం నిత్యశ్రీ మరియు ఎల్లో బెల్ట్ చైత్ర లు సాధించగా లాస్య చైత్ర దక్ష అభినవ్ అఖిలేశ్వర్ హర్షవర్ధన్ హర్షిని శ్రీ లు బంగారు పథకాలు సాధించారు. వీరికి బెల్టులు పథకాలు ఎస్సై శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సంస్కారం ఆత్మరక్షణ విద్యలు నేర్చుకోవాలని సూచించారు. కరాటే మాస్టర్ సదానందం మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బాలికలకు మార్షల్ ఆర్ట్స్ తప్పనిసరి అని ప్రతి ఒక్కరు ఈ కోణంలో ఆలోచించి నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ నసీర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## రామగిరి మండల సర్వసభ్య సమావేశం

**-గంటలోపే ముగింపు -గైర్హాజరైన పలువురు సభ్యులు, అధికారులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం తూతూమంత్రంలా సాగి, గంటలోపే ముగించారు. మధ్యాహ్నం 11:00 గంటలకు నిర్వహించాల్సిన సమావేశం 12:15 గంటలకు నిర్వహించగా ఒంటి గంటకే ముగిసింది. ముందుగా ఆయా శాఖల అధికారులు నివేదికలను వివరించగా. అనంతరం సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, ఎండి మంజూరు, బేగంపేట ఎంపీటీసీ మారగోని కరుణ లు మాట్లాడుతూ మొదటి సర్వసభ్య సమావేశంలో లేవనెత్తిన సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదని, లక్షల రూపాయలను అభివృద్ధి పనులకు అప్పు తెచ్చి చేస్తే నేటికీ బిల్లులు రాక నానా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుబంధు రైతులందరికీ సరిగా అందలేదని వైస్ ఎంపీపీ కాపరబోయిన శ్రీదేవి, మారగోని కరుణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇనుగంటి భాస్కరరావు , ఎంపీడీఓ ఇనుముల రమేష్, ఎంపీఓ కాటం భాస్కర్, , పశు వైద్య అధికారి దుర్గా ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.



## టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ , పాఠ్యప్రణాళిక తయారు...

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలం లోని అప్పన్నపేట జడ్పీహెచ్ఎస్ లో యూపీ లెవెల్ కాంప్లెక్స్ సమావేశంలో హిందీ సబ్జెక్టుపై కలెక్టర్ ఆదేశానుసారం ఉపాధ్యాయులతో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మరియు పాఠ్యప్రణాళిక తయారు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ ఓ ఆగయ్య , మండల విద్యాధికారి సురేంద్ర కుమార్ మరియు పాఠశాలల సముదాయం ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం , ఆర్పీలు జిగురు రవీందర్, మంజుల ఇతర ఉపాధ్యాయులు, పెద్దపల్లి ఓదెల, శ్రీరాంపూర్ మండలాలకు సంబంధించి న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ప్రతిమ ఫౌండేషన్ చేయూత

**-మార్కెటింగ్ మేనేజర్ కౌశిక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



నిరుద్యోగ యువతీ, యువకులకు కరీంనగర్ ప్రతిమ ఆసుపత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మార్కెటింగ్ మేనేజర్ కె.కౌశిక్ అన్నారు. రామగిరి, ముత్తారం మండలాలలోని రత్నాపూర్, కలవచర్ల, బేగంపేట, నాగపల్లి, మచ్చుపేట, లక్కారం తదితర గ్రామాలలో ప్రతిమ ఫౌండేషన్ బృందం పర్యటించి తమ పథకాల గురించి వివరించారు. ఉచిత టైలరింగ్, హౌస్ వైరింగ్, ఏసీ టెక్నీషియన్, సోలార్ ఇన్స్టాలర్, బిజినెస్ డెవలప్మెంట్ ఇతరత్రా కోర్సుల పై అవగాహన కల్పించారు. తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి ఆరోగ్యశ్రీ ఉచిత పథకం ద్వారా చికిత్స అందిస్తామని, అన్ని రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామని తెలిపారు. తల్లి బిడ్డ సంరక్షణ పథకం కింద రూ. 2000 చెల్లిస్తే ఉచితంగా కాన్పు నిర్వహిస్తారని తెలిపారు. 40 సంవత్సరాలు పైబడిన వారికి గర్భసంచి తొలగింపు ఉచితంగా అందిస్తామన్నారు. మంథని నుండి సెంటినరీ కాలనీ మీదుగా కరీంనగర్ కు ప్రతిమ ఆసుపత్రి వరకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. ఉచితంగా కంటి ఆపరేషన్ను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పల్లె ప్రతిమ పీవీరావు, గంటా. పద్మా వెంకటరమణారెడ్డి, కొండవేన. ఓదెలు, బుర్ర పద్మ శంకర్, సెక్రటరీ పెండ్లి రమ్య, ప్రతిమ ప్రోగ్రాం మేనేజర్ గీతారెడ్డి, మనోజ్,మల్లికార్జున్,అఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# అవిశ్వాసం వీగడంతో కన్నీటి పర్యాంతం అయిన ఎంపీపీ లక్ష్మి

## - 2 వ సారి ఎంపీపీ అవకాశం కల్పించడంతో మాజీ మంత్రి కొప్పుల కు కృతజ్ఞతలు
## - డబ్బు ఉందని భావనతోనే పేద ఎంపీపిపై అవిశ్వాసమా దొరా..?
## - దళిత నియోజకవర్గంలో దళిత ఎంపీపీ పై అవిశ్వాసం ఏంటి లక్ష్మణా...!

**సూర్య వెల్గటూర్**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల ఎంపీపీ కున్నమల్ల లక్ష్మీపై మంగళవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చొరవతో అవిశ్వాసం వీగడంతో భావోద్వేగానికి గురై ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఎంపీపీ కునమల లక్ష్మి కంటతడి పెట్టుకున్నారు. తనకు రెండవసారి ఎంపీపీగా అవకాశం కల్పించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తో పాటు సంబంధిత ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతూ. మాట్లాడారు... వెలగటూర్ మాజీ ఎంపీపీ దొర.. వద్ద డబ్బులు ఉన్నాయని అడుగడుగునా తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ బోరున విలపించారు. అయ్యా దొర ఒక దళిత పేద మహిళ ఎంపీపీగా ఉండకూడదా దళిత బిడ్డ ఎదుగుతుందని. ఓర్వలేక తనపై కక్షగట్టి అవిశ్వాసం పెట్టడం మీకు భావ్యమా అని ఆమె ఆవేదన కు గురయ్యారు.. మా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చొరవతో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొంది వారికే వెన్నుపోటు పొడవడం మీకు అంతా మంచిది కాదని. ఒక పేద దళితరాలపై మీరు వేసిన అస్త్రం ఊరికే ఉండదని కచ్చితంగా నా పేద ఆడబిడ్డ ఉసురు మీకు



తాకుతుందని కన్నీటి పర్యాంతమైంది. అలాగే దళిత నియోజకవర్గం లో దళిత ఎమ్మెల్యేతో పాటు ఒక ప్రభుత్వ విప్ గా ఉన్న అడ్లూరు లక్ష్మణ్ కుమార్, ఒక పేద దళిత ఎంపీపీ పై ఈ విధంగా వ్యవహరించడం సరైనది కాదని హితవు పలికారు. బిఆర్ఎస్ ఎంపీటీసీలను డబ్బులు ఆశ చూపి వారిని డబ్బులతో మభ్యపెట్టి నాలాంటి పేదరాలని కన్నీరు పెట్టిస్తే మీకు ఖచ్చితంగా నా ఉసురు తగులుతుందని అన్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నెల రోజులు గడుస్తుందని. ఇప్పటివరకు మా బిఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు జరిగాయని. ఇలా కాకుండా మీ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ప్రజలకు అందే విధంగా పరిపాలించాలి తప్ప ఇలాంటి అవిశ్వాసాలకు మీరు తెరలేపి ఇంతలా దిగజార వద్దని కోరారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ నుంచి బి ఫామ్ లపై గెలుపొందిన వైస్ ఎంపీపీ గాని మిగతా ఎంపీటీసీలు గాని డబ్బులకు ఆశపడి పార్టీ ఫిరాయింపులు చేస్తు కాంగ్రెస్ పార్టీలో చేరి మీకు ఏదో గొప్ప లకు పోకుండా పార్టీకి రాజీనామాలు చేసి వెళ్లి మళ్లీ ప్రజల్లో గెలిచి ఇలా మోసాలకు పాల్పడండి అంటూ మీడియా ముందు లక్ష్మి కన్నీళ్లు పెట్టుకున్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి తో పాటు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చల్లూరి రామచందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, ఉపాధ్యక్షులు గుండె జగదీశ్వర్, పార్టీ సీనియర్ నాయకులు గండ నర్సింగరావు, మూగల సత్యం, కనపర్తి సుధాకర్ రావు, ప్యాక్స్ చైర్మన్ గోలి రత్నాకర్ పైడిపల్లి, గుడిసెలపేట,జగదేవ్ పేట, కోటిలింగాల, సర్పంచులు గంగుల నాగేష్, మెతుకు స్వరూప స్వామి,గాగిరెడ్డి లింగమ్మ రాజేశ్వర్ రెడ్డి, నక్క మౌనిక రవితేజ, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి రియాజ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొప్పుల సురేష్, కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పదరా నారాయణరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏలేటి కృష్ణారెడ్డి, మెరుగు అశోక్ గౌడ్, కుసనపెల్లి రాజమణి, బందుల నరసయ్య గౌడ్, గాజుల బానేష్, నరసింహ చారి, కొప్పుల రత్నం, నాగుల రమేష్, రామిల్ల వినోద్, కుశనపల్లి రవి, ధ్యవన పల్లి రాజయ్య,పడిదం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## చైల్డ్ పోర్న్ చిత్రాలు పంపిస్తున్న వ్యక్తి అరెస్ట్

**సూర్య వేములవాడ**

చైల్డ్ పోర్న్ వీడయోలు డౌన్లోడ్ చేసి టేలిగ్రామ్ ద్వారా ఇతరులకు పంపిస్తూ డబ్బులు సంపాదిస్తున్నా వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించిన వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం వేములవాడ రూరల్ చెక్కపల్లి గ్రామానికి చెందిన మల్యాల అరవింద్ చైల్డ్ పోర్న్ వీడియోస్ డౌన్లోడ్ చేసి ఇతరకులకి టెలిగ్రామ్ ద్వారా షేర్ చేస్తున్నాడు. హైద్రాబాద్ సైబర్ సెక్యూరిటీ పోలీస్ సమాచారం మేరకు వేములవాడ రూరల్ ఎస్.ఐ మారుతి ఆయనను అరెస్ట్ చేశారు. తన ఫోన్లో టెలిగ్రామ్ అప్ డౌన్లోడ్ చేసి లింక్ ద్వారా 729 నీలి చిత్రాలు పంపి, ఇప్పటి వరకు రూ. 30 వేలు సంపాదించినట్లు అరవింద్ ఒప్పుకున్నాడు.

## బ్లాస్టింగ్ తో ప్రయాణికుల భయాందోళనలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ క్వారీ లో జరిగిన బ్లాస్టింగ్ తో అడ్రియాల రహదారి నుండి వెళ్ళుతున్న ప్రయాణికులు భయాందోళనకు గురై_య్యారు. రోడ్డు పక్కన నుండి వెళుతుండగా బ్లాస్టింగ్ సమయం కావడంతో అధికారులు వాహనాలను నిలిపివేశారు. క్వారీ లో ఓబీ బ్లాస్టింగ్ కావడంతో అకస్మాత్తుగా రాళ్లు అక్కడ ఆగి ఉన్న ప్రయాణికుల మీద పడ్డాయి. దీంతో కొందరు ప్రయాణికులకు చిన్నపాటి గాయాలు అయ్యాయి. ద్విచక్రవాహనాలు కింద పడ్డాయి. దీంతో అధికారులతో ప్రయాణికులు వాగ్వాదానికి దిగారు. ఈ సంఘటన పై ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు, ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఆఫీసర్ నలజాల రాధాకృష్ణ లు విచారణ చేపట్టినట్లు తెలిసింది.

## కరీంనగర్ రవాణా శాఖలో ఎంవిఐ ల బదిలీలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రవాణా శాఖ రాష్ట్ర వ్యాప్తంగా ఓ.డి. లు, అదనపు బాధ్యతలు, ఇంచార్జులు రద్దు చేయడంతో కరీంనగర్ జిల్లాలో ఓ.డి. పై పని చేస్తున్న గౌస్ పాషా ఖమ్మం జిల్లాకు, మసూద్ అలీ ,సిరాజుర్ రహ్మాన్ లు పెద్దపల్లి జిల్లాకు బదిలీ కాగా... ఖమ్మం లో బాధ్యతలు నిర్వర్తిసున్న శ్రీనివాస్ , హుస్నాబాద్ లో బాధ్యతలు నిర్వర్తిసున్న ఠాకూర్ ఈశ్వర్ సింగ్ కరీంనగర్ కు బదిలీ పై వచ్చినట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## విలీన గ్రామాలను గ్రామపంచాయతీలుగా ప్రకటించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



బహుజన సమాజ్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యనిర్వాహక కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు వర్ధవెల్లి స్వామి గౌడ్ అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్,స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు.మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో కేవలం డబ్బు,మద్యం ద్వారానే పేద ప్రజల ఓట్లను ఉన్నత వర్గాల పార్టీలు కొల్ల గొట్టాయని అన్నారు.రానున్న ఎన్నికలలో ఓటర్లను సమాయత్తం చేయడానికి బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు, నాయకులు క్షేత్రస్థాయిలో రాజ్యాంగ బద్ధమైన రాజకీయ పోరాటాన్ని చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలోని ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కారులకు ఏ విధమైనటువంటి ప్రయోజనలను ప్రవేశపెట్టబోతుందో అదే విధంగా రాజన్న సిరిసిల్ల జిల్లా,జనగామ జిల్లాల ఏర్పాటు కోసం ఉద్యమించిన ఉద్యమకారులకు అదే విధమైన ప్రయోజ నాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు.సిరిసిల్ల నియోజకవర్గంలో ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే కేటీఆర్,కేకే మహేందర్ రెడ్డి హామీ ప్రకారం సిరిసిల్ల విలీన గ్రామాలను వెంటనే గ్రామ పంచాయతీలో ప్రకటించాలని,లేనిపక్షంలో బహుజన సమాజ్ పార్టీ పక్షాన పోరాటం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గజ్జల అశోక్,జిల్లా ఇన్చార్జి మ్యాకల మునిందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేందర్, కోశాధి కారి మహమ్మద్ అబ్దుల్ నబీ,జిల్లా కార్యదర్శి అరు కల రమేష్, సిరిసిల్ల నియోజకవర్గ అధ్యక్షుడు లింగంపల్లి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన వుగిలే సత్తయ్య తల్లి వుగిలే మల్లవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని, కట్టలింగంపేట గ్రామానికి చెందిన మల్లారపు పోశయ్య- మల్లవ్వ ల ఇటీవల ప్రమాదంలో గాయపడగా వారిని, అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, వార్డు సభ్యులు బొడపట్ల కుంటయ్య తల్లిగారు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా వారి కుటుంబాన్ని బుధవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు గారు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ జలగం కిషన్ రావు, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, మార్కెట్ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ డప్పుల అశోక్, ఎంపీటీసీ రమేష్ రావు, సర్పంచ్ లు అంబిరి కల్పన నరేశ్, మ్యాకల పరశురాములు, దుమ్ము ఆనంద్, ఏనుగుల జమున, నాయకులు ఎండి ఇస్మాయిల్, కొమ్ము రమేష్, ప్యాక్స్ డైరెక్టర్ పకిడే గోపాల్, గంద్ర లక్ష్మణరావు, మనోజ్, గుడిసె రమేష్, మోత్కుపల్లి జలంధర్, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ జి ఎఫ్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక,

**సూర్య,కరీంనగర్ రూరల్**



కొత్తపల్లి మండలం ఎలగందుల మోడల్ స్కూల్ కు చెందిన 9 వ తరగతి విద్యార్థి సిహెచ్.అక్షిత్ 67వ ఎస్ జి ఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికయ్యాడు, ఈ సందర్భంగా బుధవారం స్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థి సిహెచ్.అక్షిత్ ను పాఠశాల ప్రిన్సిపల్ వి.సరిత, ఎస్ఎంసి చైర్మన్ సుధాకర్,పీడీ హరీష్ అభినందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్రస్థాయికి కూడా ఎంపిక కావాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో లారీ డ్రైవర్ల స్టీరింగ్ డౌన్ ధర్నా

**సూర్య జగిత్యాల టౌన్**



కేంద్ర ప్రభుత్వం లారీ డ్రైవర్లపై 10 లక్షల జరిమానా జి వో ను రద్దు చేయాలని జగిత్యాల జిల్లా కేంద్రంలో లారీ డ్రైవర్లు బుధవారం స్టీరింగ్ డౌన్ ధర్నా చేపట్టారు. డ్రైవర్లు కొత్త బస్ స్టాండ్ చౌరస్తా నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో 150 లారీ డ్రైవర్ల సంఘాలు ఉన్నాయని, వీరెవ్వరికి పార్కింగ్ స్థలం లేదన్నారు. లారీలు పార్కింగ్ చేసుకోవడం కోసం స్థలం కేటాయించాలన్నారు. అలాగే సింగల్ పర్మిట్ విదానాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# తక్షిల స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

## - ఆకట్టుకున్న చిన్నారుల వేషదారణలు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని కృష్ణా నగర్ లో గల తక్షిల స్కూల్ లో బుధవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా చిన్నారుల హరిదాసుల వేష దారణలు, వారు తయారు చేసిన గంగిరెద్దులు చూపరులను ఆకట్టుకున్నాయి. స్కూల్ గ్రౌండ్ లో యాజమాన్యం ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు, పూరి గుడిసె లను ఆహుతులు ఆసక్తిగా తిలకించారు. చిన్నారులు స్కూల్ ఆవరణలో వేసిన రంగు రంగుల ముగ్గులు ముచ్చట గొలిపేలా ఉన్నాయని తల్లిదండ్రులు అభినందించారు. ముందస్తు సంబరాల్లో చిన్నారులు కేరింతలు కొడుతూ నృత్యాలు చేశారు. గాలిపటాలు ఎగురవేస్తూ సంబరాలు



చేసుకున్నారు. అనంతరం ఒకరికొకరు స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసి సంబరాలను స్వయంగా పర్యవేక్షించారు.

# కేటీఆర్ అడుగులకు మడుగులొత్తేందుకే సిరిసిల్ల వస్త్రం పరిశ్రమ బంధు నిర్ణయం

**- పవర్లూమ్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంతం రవి**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు అడుగులకు మడుగులొత్తే పనుల్లో భాగంగానే యజమానులు సిరిసిల్ల పాలిస్టర్ వస్త్ర పరిశ్రమ బందుకు పిలుపునిచ్చారని లాల్ బావుట చేనేత పవర్లూమ్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంతం రవి విమర్శించారు. బుధవారం సుభాష్ నగర్ లోని కార్మిక భవనంలో లాల్ బహుట చేనేత, పవర్లూమ్ కార్మిక సంఘం ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంతం రవి మాట్లాడుతూ పాలిష్టర్ యాజమానులు వస్త్ర పరిశ్రమ లో విపరీతమైన మాంద్యంఉందని, బతుకమ్మ చీరలకు ప్రభుత్వాలు బిల్లులు ఇవ్వడం లేదని ఆరోపిస్తూ వస్త్ర పరిశ్రమ నిరవధిక సమ్మెలోకి వెళ్తామని ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం సరైన చర్య కాదన్నారు. పాలిస్టర్ యజమానుల సంఘం తీసుకున్న నిర్ణయాన్ని లాల్ బహుట చేనేత కార్మిక సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన వెల్లడించారు. సంక్రాంతి పండుగ రోజు సమ్మెలోకి వెళ్తే కార్మికుల కార్మికుల కుటుంబాల పరిస్థితి ఏమిటని పంతం రవి ప్రశ్నించారు. వాస్తవానికి ప్రతి సంవత్సరం జనవరి నెలలో వస్త్ర పరిశ్రమ మాంద్యం ఉంటుందని, ఈ విషయము యజమానులకు తెలియనీ విషయం కాదని అన్నారు. గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ కాలంలో ఎన్నడూ



సమ్మెకు వెళ్లని పాలిస్టర్ యాజమాన్యాలు ఎవరి ప్రోద్బలంతో సమ్మె చేస్తున్నారో సిరిసిల్ల ప్రజలందరికీ తెలుసని ఆయన అన్నారు. వాస్తవానికి బతుకమ్మ చీరలకు సంబంధించిన పెండింగ్ బకాయిలు 2 కోట్ల 60 లక్షల రూపాయలు తమ హయాంలో ఇప్పించలేని ప్రస్తుత సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కేటీఆర్ ప్రస్తుత సమ్మెకు బాధ్యత వహించాలన్నారు. అదే క్రమంలో విద్యుత్ సమస్యను కూడా పరిష్కరించలేని ఎమ్మెల్యేకు వత్తాసుగామారి, ఆయన ప్రోత్బలంతోసమ్మెకు వెళ్లడం చాలా దురదృష్టకరమన్నారు. సమ్మెలోకి వెళ్తామని చెప్పిన టెక్స్టైల్ పార్క్ యజమానులు ప్రభుత్వ ఆర్డర్లు తీసుకున్నారని, అదే పద్ధతిలో సమ్మెలోకి వెళ్తామని బెదిరించి చెప్పి పాత బకాయిలు, పాత పద్ధతుల్లో ఆర్డర్లు తెచ్చుకుందామని ఆశించడం సరైన విధానం కాదని విమర్శించారు. వారం రోజుల క్రితం పరిశ్రమ సమస్యలు అడిగిన చర్చలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి స్పష్టంగా త్వరలోనే పాత బకాయిలు చెల్లిస్తామని చెప్పినప్పటికి సమ్మెలోకి వెళ్దామని నిర్ణయించడం దుర్మార్గమైన చర్య అని పంతం రవి దుయ్యబట్టారు. నిజంగా యజమాన్యాలకు చిత్తశుద్ధి ఉంటే ఈ పరిశ్రమ సంక్షోభానికి ప్రధాన కారణం అయిన ప్రస్తుత ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంప్ ఆఫీస్ ముందు ధర్నా చేయడానికి పాలిస్టర్ యజమానులు సిద్ధంగా ఉండాలని పంతం రవి సవాల్ చేశారు. చేనేత జోలి శాఖ అధికారుల అండదండలతో అనేకమైన ఎస్ఎస్ఐ యూనిట్ల ను సృష్టించుకుని ఇప్పటివరకు బడా పెట్టుబడిదారులు ఉత్పత్తులు చేశారని, ఆసాములకు సంబంధించిన మ్యాక్స్ సొసైటీలను తమ దగ్గర ఉంచుకొని కోట్లాది రూపాయలను సంపాదించారని ఆయన ఆరోపించారు. ఇప్పుడు మాంద్యం పేరుతో కార్మికుల పొట్టగొట్టడం సరైన చర్య కాదని ఆవేదన వ్యక్తం చేశారు .నిజానికి బతుకమ్మ చీరల ఉత్పత్తికి ముందు పాలిస్టర్ యజమానుల ఆస్తులు ఏమిటో, ఇప్పుడు వారి ఆస్తులు ఏమిటో చర్చకు రావాలని సవాలు చేశారు. ఇప్పటికైనా తమ విధానాలను మార్చుకొని సమ్మెకు వెళ్లకుండా ఉండాలని, లేని పక్షంలో జరిగే పరిణామాలకు యజమాల సంఘమే బాధ్యత వహించాల్సి వస్తుందని పంతం రవి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నల్ల చంద్రమౌళి, సంఘం అధ్యక్షులు అధ్య వేణు ,అన్నల్దాసు గణేషు, కొంక విజయ్, తదితరులు పాల్గొన్నారు.




## న్యూస్ పేపర్ డీలర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణ న్యూస్ పేపర్ ఏజెన్సీ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆవిష్కరించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాల యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్,యూనియన్ గౌరవ అధ్యక్షులు ఆడెపు రవీందర్ తో కలిసి జిల్లా ఎస్పీ అఖిల్ మహత్యం నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు గొల్లపల్లి మల్లేశం, ప్రధాన కార్యదర్శి పోచంపల్లి రాజు, సంయుక్త కార్యదర్శి బొద్దుల బాలకృష్ణ, కోశాధికారి గుండెల్లి నాగభూషణం, గౌరవ సలహాదారులు బైరి దేవదాస్, కార్యవర్గ సభ్యులు పిసక సాయికుమార్ పాల్గొన్నారు.

## శబరిమలై కి బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో 41 రోజుల దీక్షల అనంతరం స్థానిక హనుమాన్ టెంపుల్ ఆలయం లో అయ్యప్ప స్వాములు గురు స్వాములు, నాగిరెడ్డి స్వామి, రాములు స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాములకు ఇరుముడి కట్టారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి ముడుపులు చెల్లించేందుకు పలువురు భక్తులు స్వాములకు కానుకలు అందజేశారు. అయ్యప్ప స్వాములు శబరికి తరలి వెళ్తుండగా గ్రామ ప్రజలు సాగనంపారు. అనంతరం ప్రత్యేక వాహనాలలో శబరికి అయ్యప్ప స్వాములు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో చెస్ డైరెక్టర్ మాగుల మల్లేశం , గురు స్వాములు నాగిరెడ్డి, రాములు స్వాములు నీలం రాజేష్ బాబు, గారి పెల్లి దేవరాజు, నేరళ్ల ముత్యం, గుమ్మడి రాజేశం, గడ్డం సత్తయ్య ,రాజం, వెంకటేష్, కళ్యాణ్ ,వెంకటేశం, వినోద్ అయ్యప్ప భక్తులు మూఢశంకర్ అజయ్, మణికంఠ, మారుతి, కిషోర్, ముఖేష్, మణిదీప్, సాయి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## పండగపూట కార్మికులను పస్తులుంచద్దు

**సూర్య తంగళ్లపల్లి**

టెక్స్ టైల్ పార్క్ లో యజమానులు బంద్ పెట్టిన పరిశ్రమలను వెంటనే ప్రారంభించి కార్మికులకు ఉపాధి కల్పించాలని పలు డిమాండ్లతో సిఐటియు ఆధ్వర్యంలో ఈరోజు టెక్స్ టైల్ పార్క్ లో పనిచేస్తున్న పవర్లూమ్ మరియు అనుబంధ రంగాల కార్మికులు పార్కు గేటు ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ కార్మికులకు శాశ్వత ఉపాధి కొరకు ఏర్పాటు చేసిన టెక్స్టైల్ పార్కులో ప్రస్తుతం యజమానులు పరిశ్రమలను బందు పెట్టడం వలన టెక్స్ టైల్ పార్క్ పై ఆధారపడి పనిచేస్తున్న పవర్లూమ్ మరియు అనుబంధ రంగాల కార్మికులందరూ పని లేక వేతనాలు రాక పండుగ పూట పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం వెంటనే టెక్స్ టైల్ పార్క్ లో యజమానులు బంద్ పెట్టిన పరిశ్రమలను వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు తీసుకొని కార్మికులకు ఉపాధి కల్పించాలని , పవర్లూమ్ మరియు అనుబంధ రంగాల కార్మికులకు బంద్ కాలం వేతనాలను ఇప్పించాలని అదేవిధంగా ప్రభుత్వం టెక్స్ టైల్ పార్కు అభివృద్ధి కార్మికుల సంక్షేమానికి సత్వర చర్యలు చేపట్టాలని, టెక్స్ టైల్ పార్కులో ప్రభుత్వం ఇచ్చే ఆర్డర్లలో పవర్లూమ్, అనుబంధ రంగాల కార్మికులకు ప్రయోజనం చేకూరే విధంగా ప్రభుత్వం కూలీ రేటు నిర్ణయించి అమలు చేయాలని , టెక్స్ టైల్ పార్కు అభివృద్ధికి ప్రభుత్వం యజమానులతో పాటుగా పవర్లూమ్ మరియు అనుబంధ రంగాల కార్మికుల ప్రతినిధులతో ఒక కమిటీ వేయాలని డిమాండ్ చేశారు పై సమస్యలపై టెక్స్ టైల్ పార్క్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో తొందర్లోనే ప్రభుత్వం అధికారుల దగ్గరికి వెళ్లి కలుస్తామని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో టెక్స్ టైల్ పార్క్ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్ , అక్కల శ్రీనివాస్ , ఆడెపు శుభ శేఖర్ , కనుకయ్య , రాజేంద్రప్రసాద్ , రమేష్ , నరేష్ , రాజు , నాగయ్య , మహేందర్ , వార్పిన్ యూనియన్ నాయకులు నరేందర్ , దయానంద్ , బాబు , వైపని యూనియన్ నాయకులు మోహన్ , శేఖర్ , ముకుందం జాఫర్స్ యూనియన్ నాయకులు రమేష్ , నరేష్ మరియు అనుబంధ రంగాల కార్మికులు పాల్గొన్నారు

## మాజీ జెడ్పిటిసి కి ఉత్తమ రైతు పురస్కారం

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం స్తంభంపల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడు కు బుధవారం రోజు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పొలస, జగిత్యాలలో జరిగిన కిసాన్ మేళా లో ఉత్తమ రైతు పురస్కారాన్ని అందజేశారు. లక్ష్మీపతి గౌడుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## దేశాయిపల్లి గ్రామానికి చేరుకున్న అయోధ్య రామయ్య అక్షింతలు ఇంటిటికి వితరణ

**సూర్య బోయినపల్లి**



అయోధ్య శ్రీ రామ సీతారామచంద్ర స్వామి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రము జనవరి (22)సందర్భంగా శ్రీ రాములవారి అక్షింతలు బోయినిపల్లి మండలం దేశాయిపల్లి గ్రామంలోని ఇంటింటికి తిరిగి అక్షింతలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఒంటెల గోపాల్ రెడ్డి, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, పెండ్యాల అనిల్ రెడ్డి, కళ్యాణం అనిల్, ఏమి రెడ్డి మల్లారెడ్డి, నిమ్మ అంజిరెడ్డి, మానేరు లచ్చిరెడ్డి, నిమ్మ చంద్రారెడ్డి,నిమ్మ గోపాల్ రెడ్డి, బత్తిని హరీష్, పొన్నాల మల్లేశం,సంధి శ్రీనివాస్ రెడ్డి, నిమ్మ అంజిరెడ్డి, ఒంటెల భరత్ రెడ్డి,నిమ్మ వినోద్ రెడ్డి, బత్తిని అనిల్, కట్కూరి ఆంజనేయులు,చంద్రకాని వెంకటేష్, కళ్యాణం వెంకటేష్, శ్రీ రామ ఆంజనేయ భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అర్బన్ బ్యాంక్ చైర్మన్ గాజుల నారాయణ అవుట్

**- అనర్హుడు అని ప్రకటించిన జిల్లా సహకార అధికారి - ప్రభుత్వం మారడంతో పదవి పోక తప్పలేదు**

**- ఉపాధ్యక్షునికి బాధ్యతలు అప్పగిస్తూ అధికారుల ఉత్తర్వులు**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంకు చైర్మన్గా గాజుల నారాయణను తొలగిస్తూ జిల్లా సహకార అధికారి బుద్ధ నాయుడు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2019 మే లో అర్బన్ బ్యాంక్ అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు స్వీకరించిన గాజుల నారాయణ పై ఇప్పటికే రెండుసార్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినప్పటికీ అధికార పార్టీ అండదండలతో కోరం లేక అవిశ్వాసం వీగిపోయింది. అయినప్పటికీ గాజుల నారాయణ ఒంటెద్దు పోకడలపై ఆది నుంచి అర్బన్ బ్యాంకు డైరెక్టర్ లు నిరసన వ్యక్తం చేస్తూనే ఉన్నారు. చివరకు గత వార్షిక సర్వసభ్య సమావేశం సైతం డైరెక్టర్లు బహిష్కరించారు. డైరెక్టర్ లు లేకపోవడంతో కోరం లేక వార్షిక మహాసభ సైతం వాయిదా పడింది. టిఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగినన్నాళ్ళు ఎలాగోలా నెట్టుకొచ్చిన అర్బన్ బ్యాంక్ చైర్మన్ గాజుల



నారాయణ రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో తన పదవిని కోల్పోక తప్పలేదు.

**-ముగ్గురు పిల్లల ఫిర్యాదుతో చేజారిన పదవి.**

మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కేటీఆర్ అండదండలతో ,స్థానిక బిఆర్ఎస్ నేతల సహకారంతో డైరెక్టర్లు అవిశ్వాసం ప్రకటించిన ప్రతిసారి తన పదవిని కాపాడుకున్న గాజుల నారాయణ, ముగ్గురు పిల్లల వ్యవహారంలో మాత్రం పదవిని కోల్పోయారు. సహకార చట్టం ప్రకారం 1996 తర్వాత ముగ్గురు పిల్లలను కలిగి



ఉన్నారని అర్బన్ బ్యాంకు ప్రాథమిక సభ్యుడు రాగుల రాములు 2023 జనవరి 4న ఫిర్యాదు చేశారు. రాగుల రాములు ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన సహకార శాఖ అధికారులు అర్బన్ బ్యాంక్ చైర్మన్ గాజుల నారాయణ ముగ్గురు పిల్లలను కలిగి ఉన్నారన్న విషయాన్ని నిర్ధారించారు. ఈ మేరకు ఫిర్యాదు పై వివరణ ఇవ్వాల్సిద్దిగా అర్బన్ బ్యాంక్ చైర్మన్ గాజుల నారాయణకు నోటీసులు అందజేశారు. ఈ నెల ఆరున గాజుల నారాయణ సమర్పించిన లిఖితపూర్వక వివరణలో ముగ్గురు పిల్లలు ఉన్నట్టు స్పష్టం కావడంతో సహకార చట్టం ప్రకారం అనర్హునిగా ప్రకటిస్తూ అర్బన్ బ్యాంక్ అధ్యక్ష పదవి నుండి తొలగిస్తూ జిల్లా సహకార అధికారి ఉత్తర్వులు జారీ చేశారు.

# విధి నిర్వహణలో సిరాజ్ ది ప్రత్యేక ముద్ర

## - దళిత బంధు పథకం లో విశేష కృషి

## - ఎంవిఐ సిరాజ్ బదిలీ పట్ల ఆవేదన

**సూర్య, హుజురాబాద్**

చాలా మంది ఉద్యోగులు, అధికారులు విధి నిర్వహణ చేశామా...? లేదా అన్నట్లుగా పని చేస్తారు. కానీ కొంత మంది తనకు కేటాయించిన బాధ్యతను బాధ్యతతో, అంకితభావంతో పనిచేసే వారు కొంతమంది మాత్రమే. అలాంటి కోవకు చెందిన అధికారి హుజురాబాద్ నుండి బదిలీ అవుతున్న ఎంవిఐ సిరాజ్ రహమాన్. 2020లో హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు ఎండి. సిరాజ్ ఉర్ రహమాన్ తీసుకున్నారు. విధి నిర్వహణలో తనకంటూ ఒక ప్రత్యేకమైన ముద్రను సంపాదించుకొని... గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని హుజురాబాద్ నియోజకవర్గం వ్యాప్తంగా దళిత బంధు పథకంలో లబ్ధిదారులు ఎంపిక చేసుకున్న వాహన యూనిట్ల కేటాయింపులో సమర్థవంత బాధ్యతలను నిర్వహిం చి వాహనదారుల నుంచి, ప్రజల నుంచి ప్రశంసలందుకున్న హుజురాబాద్ ఎంవీఐ బది లీపై వెళ్ళటంపై వాహనదారులు, ప్రజలు ఆవేద న వ్యక్తం చేస్తున్నారు. తన పదవీ కాలంలో దళిత బంధు పథకంకు మంజూరైన 7800 వాహ నాలకు రిజిస్ట్రేషన్ చేసిన ఘనత ఆయనకు దక్కింది.

**- తనిఖీలు.... మార్పు కోసం ప్రయత్నం....**

హుజురాబాద్ ఎంవీఐ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వాహనాల తనిఖీలు ముమ్మరంగా చేపట్టారు. ధ్రువీకరణ పత్రాలు లేకుం డా వాహనాలు నడుపుతున్న వాహన డ్రైవర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ ఇచ్చి వారిలో మార్పుకు ప్రయత్నం చేశారు. దీనివల్ల వాహనదారులు సమయానికి వారి వాహన టాక్స్ లు కట్టి ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా చేసేవారు. ప్రతి డ్రైవరు రోడ్డుపై వాహనం న డిపే సమయంలో తన వెనుక కుటుంబం ఆధారపడి ఉందన్న విషయాన్ని మరవకూడదని ఎంవిఐ సిరాజ్ డ్రైవర్లకు పదే పదే గుర్తు వచ్చేలా చెప్పేవారు. దాంతో కొంత శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గిపోయాయి. పరిమితికి మించి వెళ్తున్న వాహన దారులకు ప్రత్యేక అవగా హనలు నిర్వహించి కౌన్సెలింగ్ నిర్వహించారు.



**- దళిత బంధు లబ్ధిదారులకు అధిక సేవలు.....**

అప్పటి రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు పథకం ప్రవేశపెట్టగా హుజురాబాద్ నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించింది. దీని వల్ల హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట, హుజురాబాద్, వీణవంక, ఇల్లంత కుంట, కమలాపూర్ మండలాల దళితులకు వాహనాలు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించారు. వీటన్నిటి రిజిస్ట్రేషన్లు లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా ఎంవిఐ సిరాజ్ తన విధులను సక్రమంగా నిర్వహించారు. దళిత బంధు లబ్ధిదారుల మన్నలను పొందారు. హుజురాబాద్ మండలంలోని 19 గ్రామ పంచాయతీల్లో దళిత బంధు పథకం కింద వాహన యూనిట్లను ఎంపిక చేసుకున్న లబ్ధిదారులకు యూనిట్ల నిర్వహణ గురించి సంపూర్ణంగా అవగాహన కల్పించారు. వాహనాల ఎంపికలో జాగ్రత్తలు గురించి వివరించటంతో చాలా మంది దళిత బంధు వాహన యూనిట్లనే ఎంపిక చేసుకున్నారు. ఎంపిక చేసుకున్న లబ్ధిదారులకు లైసెన్స్ మంజూరిలో ఎలాంటి అవకత వకలు జరగకుండా జారీ జరగడంతో ఎంవిఐ పై సర్వత్ర ప్రశంసలు అందుకున్నారు.



**- అతడి తీరు వినూత్నం....**

మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న సిరాజ్ కేవలం అధికారిగా కాకుండా సాధారణ పౌరుడిలా ఆలోచిస్తూ ఇతరులకు ఎలా సహాయం అందించాలని ఆలోచించడంతో అతని ఆఫీసుకు వచ్చే వారితో ఆయన కలుపుగోలుగా ఉండేవాడు. సిబ్బందిని సైతం ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా కలుపుగోలుగా ఉంటూ మిగతా వారికి భిన్నంగా ఉండేవాడు.

# జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## -కలెక్టర్ అనురాగ్ జయంతి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనీ కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పెండింగ్ భూ సేకరణ, నిర్మాణ పనుల పురోగతి, ప్యాకేజీ-9 , 12 పెండింగ్ పనుల పై జిల్లా కలెక్టర్ రెవెన్యూ, అటవీ, ఇంజనీరింగ్ అధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు స్టేజ్-2 ఫేజ్-1 పెండింగ్ భూ సేకరణ, నిర్మాణ పనుల వేగంగా పూర్తి చేయాలన్నారు. ప్యాకేజీ-9, 12 పెండింగ్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు.ఈ ప్రాజెక్ట్ ల పూర్తి కి ఇంకా నిధులు కావాల్సి వస్తే సంబంధిత సమగ్ర ప్రతిపాదనలు ప్రభుత్వానికీ నివేదించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అటవీ అనుమతులు సకాలంలో రాక జిల్లాలో కొన్ని చోట్ల రోడ్లు, ఇతర అభివృద్ధి నిర్మాణ పనులు వేగంగా చేయలేకపోతున్న దృష్ట్యా. రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ పెండింగ్ సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, జిల్లా అటవీ అధికారి బాలమని, ఆర్డీఓ మధు సూదన్ , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి గంగయ్య, ఎస్ వై పి ఈఈ సంతు ప్రకాష్ , కలెక్టరేట్ పర్యవేక్షకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ బిల్లులు ఇప్పించండి

## మంత్రి పొన్నంను కలిసిన జిల్లా సర్పంచులు

**సూర్య - మానకొండూర్**

సర్పంచుల పెండింగ్ నిధులు లక్షల్లో పేరుకుపో యాయని వెంటనే చెల్లించేలా కృషి చేయాలని మానకొండూరు మండలం నిజా యితీ గూడెంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు రాష్ట్ర సర్పంచ్‌ల సంఘము గౌరవ అధ్యక్షులు అంజనీ ప్రసాద్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు లక్షల్లో పేరుకు పోయాయని, భార్యల మెడల మీది పుస్తెలతాడులు కుదపెట్టి మరి పనులు చేసామని గత ప్రభుత్వం బిల్లులు సకాలంలో చెల్లించక వడ్డీలు కట్టలేక తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నామని కొందరు సర్పంచులు అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్య సైతం చేసుకున్నారని సర్పంచులు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తో వారి ఆవేదనను తెలియజేశారు. వెంటనే పెండింగ్ బిల్లులు ఇప్పించాలని, ఎన్నికలు వాయిదా పడితే సర్పంచ్‌లకు పర్సన్ ఇంచార్జి ఇచ్చి కొనసాగించాలని మంత్రిని విజ్ఞప్తి చేశారు.దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సర్పంచ్ లు పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించి పూలబుకేను అందజేశారు. ఈ కార్యక్రమం మానకొండూరు సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు నల్ల వంశీధర్ రెడ్డి, సర్పంచులు మేడి అంజయ్య, నేరెళ్ల మహేందర్ గౌడ్, బింగి కరుణాకర్, బొళ్ల మురళీధర్, మామిడి సతీష్ రెడ్డి, త్రివేణి తిరుపతి రెడ్డి, బొళ్ల వేణు, రాజు, బొట్ల కిషన్, లింగంపెల్లి జ్యోతి, బాలరాజు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య వేములవాడ**





వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గర్భాలయంలో ఉదయం అర్చకులు స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం నిర్వహించారు. ఆల యంలోని పరువార దేవతలకు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. సాయంత్రం స్వామి వారి కల్యాణ మండపంలో వైభవంగా మహా లింగార్చన నిర్వహించారు. ఉదయం నుండి ఆలయంలో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

# బాలిక సాధికారత దిశగా కరీంనగర్ జిల్లాలో స్నేహిత కార్యక్రమం

## - భవిష్యత్తుకు విద్యార్థి దశ నుండే పునాది వేయండి - జిల్లాలో 'స్నేహిత' కార్యక్రమం ప్రారంభం - కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

బాలిక సాధికారత దిశగా కరీంనగర్ జిల్లాలో స్నేహిత కార్యక్రమమును చేపట్టడం జరిగిం దని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం తిమ్మాపూర్‌లోని తెలంగాణ రాష్ట్ర మోడల్ పాఠశాలలో జిల్లా వ్యాప్తంగా చేపట్టిన స్నేహిత కార్యక్రమును జిల్లా కలెక్టర్ ప్రారం భించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా ర్థులు ఇంటర్నెట్ సౌకర్యాన్ని మంచి పనులకు మాత్రమే ఉపయోగించాలని సూచించారు. ఇంటర్నెట్ వల్ల పెడదారి పట్టి జీవితాలను కోల్పోయిన ఎంతోమంది గురించి నిత్యం పత్రికల్లో చదవుతూనే ఉన్నామని తెలిపారు. ఆడపిల్లలు ఏ సమస్య ఉన్నా ధైర్యంగా తల్లిదండ్రు లకు, ఉపాధ్యాయులకు చెప్పాలని అన్నారు. వారి సమస్యలను పరిష్కరిం చేందుకు టోల్‌ఫ్రీ నెంబర్లు, షీ టీములు వంటి ఎన్నో సేవలు ఉన్నాయని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి మాట్లాడుతూ బాలికా సాధికారత దిశగా కరీంనగర్ జిల్లాలో 'స్నేహిత' కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ఆడపిల్లల భవిష్యత్తుకు పునాది వేయడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. బాలికా సాధికారత కమిటీ లను ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఆధ్వర్య ంలో ప్రతి శుక్రవారం జిల్లాలోని రెండు పాఠశాలల్లో 'స్నేహిత' కార్యక్రమం ఏర్పాటు చేస్తాయని, ఇందులో విద్యార్థులకు బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, లింగ వివ క్షత, ఆరోగ్య సమస్యలు, తీసుకోవాల్సిన సమ తుల ఆహారం, ఆడపిల్లల భద్రత కోసం ప్రభు త్వం అందిస్తున్న సేవలు, ఆపదలో వారిని రక్షించేందుకు జిల్లా యంత్రాం గం పని చేస్తున్న తీరు, వారికోసం అందుబాటులో ఉన్న టోల్‌ఫ్రీ నెంబర్లు, వైద్య సదుపాయాలు, పోలీసు, న్యాయం సహాయం వంటి కార్యక్రమాల మీద అవగాహన కల్పిస్తారు. విద్య ప్రాధాన్యత, భవిష్యత్తులో తీసుకో వాల్సిన నిర్ణయాలపై సూచనలు చేస్తారు. విద్యార్థులు ఎలా పెడదోవ



పడుతున్నారని, సన్మార్గంలో నడిచేం దుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిపుణులతో అవగా హన కల్పిస్తారని ఆమె తెలిపారు. అనం తరం సంబంధిత అధికారులు విద్యార్థులకు ఫిజి కల్ అక్టివి టీస్, డ్రగ్స్ అడిక్షన్, షీటీమ్ సేవలు, ఇంటర్నెట్ దుష్ఫలితాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. తిమ్మాపూర్ సర్పంచ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రావు, జిల్లా వైద్యాధికారి కే లలితా దేవి, కరీంనగర్ రూరల్ సిడిపిఓ సబితా కుమారి, డిసిపిఓ శాంత, తహసీల్దార్, ఎంపిడిఓ, ఎంఈఓ సర్పంచ్ నీలిమ పాల్గొన్నారు.

# కరీంనగర్ కార్పొరేషన్ లో జరిగిన డిజిల్ కుంభకోణంపై విచారణ జరిపించాలి

## - సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు డిమాండ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ నగరపాలక సంస్థ డిజిల్ వినియోగంపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పైడిపల్లి రాజు ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్నిబుధవారం కోరారు. కరీంనగర్ నగరపాలక సంస్థలో అవినీతి రాజ్యమేలుతుందని వాడకంలో లేని వాహనాలకు సైతం డీజిల్ బిల్లులను పెట్టడం ఆ బిల్లులను పరిశీలించే ఆడిట్ అధికారి మౌనంగా ఉండడం చూస్తుంటే పలు అనుమానాలు వస్తున్నాయని దీంట్లో ఆడిట్ అధికారి పాత్ర కూడా ఉందా? అనే ప్రశ్న వస్తుందని ఆరోపించారు.నగరపాలక సంస్థలో ప్రజా ప్రతినిధులు,అదికారులు కుమ్మక్కై కోట్ల రూపాయలు దండుకుంటున్నారని దండించే వారే దండుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఇంత జరుగుతున్న మేయర్, డిప్యూటీ మేయర్ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. దీంట్లో ఇంత అవినీతి జరుగుతున్న వారు ప్రశ్నించకపోవడం చూస్తుంటే వారి భాగస్వామ్యం కూడా ఉందా అనేప్రశ్న తలెత్తుతుందన్నారు. నగరపాలక సంస్థ పూర్తిగా అవినీతి అక్రమాలకు అడ్డగా మారిందని డిజిల్ బిల్లులో గోల్ మాల్, టౌన్ ప్లానింగ్ అధికారుల అక్రమాలు, జంక్షన్ల నిర్మాణంలో



దోపిడీ,రహదారుల నిర్మాణాల్లో నాణ్యత లేకపోవడం, డ్రైనేజీల్లో నిర్మాణం లో నాణ్యత లోపించడం ఇలా చెప్పుకుంటా పోతే కోకోల లుగా సమస్యలు ఉన్నాయని, కాంట్రాక్టర్ల దగ్గర కాసులకు కక్కుర్తి పడి గత బి ఆర్ ఎస్ ప్రభుత్వపాలకులు పూర్తిగా భ్రష్టు పట్టించారని అవినీతి అక్రమాలపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపించాలని పైడిపల్లి రాజు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నగర పాలక సంస్థ మేయర్, ప్రజాప్రతినిధుల, మున్సిపల్ అధికారుల అవినీతి నీ బయటకు తీసి ఆందోళన చేస్తామని పైడిపల్లి రాజు హెచ్చరించారు.

## అన్నదాన ట్రస్ట్ ఏర్పాటుకు విరాళాల సేకరణ

**సూర్య, చొప్పదండి**



.చొప్పదండి లోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ 9వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన అయ్యప్ప పడిపూజ మహోత్సవంలో శ్రీ శ్రీ శ్రీ వేంకటేశ్వర శర్మ గురుస్వామి అయ్యప్ప కమిటీ లో ఉన్న అయ్యప్ప స్వాముల నుండి, ఇతర భక్తుల నుండి సేకరించిన దాదాపు 20 లక్షల విరాళాల తో పాటుగా ఇతర దాతలు,ఎన్ఆర్ఐ లు,ఈ అన్నదాన ట్రస్ట్ కి విరాళాలు ఇవ్వవలసిందిగా శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ మొట్ట మొదటి చైర్మన్ (ఫౌండర్ చైర్మన్) ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో కోరారు. అదే విధంగా వార్షికోత్సవంలో ప్రకటించిన స్వాములు, ఇతర దాతలు తొందరగా డబ్బులు ఇస్తే వాటి వడ్డీ ద్వారా వచ్చే ఆదాయంతో అయ్యప్ప స్వాముల దీక్షా సమయంలో అయ్యప్పలకు ప్రతీ రోజు అన్నదానం చేయడానికి వీలుంటుందని ఫౌండర్ చైర్మన్ అన్నారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలకు మంత్రి పొన్నం కు ఆహ్వానం

**సూర్య, చొప్పదండి**



నేడు నిర్వహించే స్వామి వివేకానంద 161వ,జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిలు హాజరుకావాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను, నిర్వాహకులు వివేకానంద యూత్ క్లబ్ ఆహ్వానించారు.ఈ కార్యకరమంలో అధ్యక్షులు, దండె శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు తాటిపెల్లి అంజయ్య, దూస రాము, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, కాంగ్రేస్ నాయకులు, ముద్దసాని రంగన్న, చీకటి కుమారస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ లో సురక్షిత బాల్యంపై అవగాహన

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని మోడల్ స్కూల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతి ఆదేశాల మేరకు సురక్షిత బాల్యంపై అవగాహన (సోషల్ అవేర్నెస్ కాన్సెప్ట్ చైల్డ్ హుడ్) కల్పించేందుకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని, మంచి ఆహారం తీసుకొని మాదక ద్రవ్యాల పట్ల అవగాహన ఉండాలని, వ్యక్తిగత శుభ్రత గురించి, ఆత్మరక్షణ గురించి సమస్యలు వచ్చినప్పుడు తల్లి లేదా ఉపాధ్యాయులకు చెప్పాలని, సమయపాలన పాటించాలని, బాగా చదువుకొని మంచి పేరు తెచ్చుకోవాలని తెలపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరుణ, సూపర్ వైజర్ శ్యామల, శశి కిరణ్ మై, పోలీస్ బృందం ఇంచార్జీ శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అయోధ్య అక్షింతల వితరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధి సంజీవ్ నగర్ లో, లక్ష్మీ నగర్ ప్లాట్ లలో బుధవారం గ్రామస్తులు పెద్ద ఎత్తున శోభాయాత్ర నిర్వహించారు. అయోధ్య అక్షింతలతో ఊరేగింపు నిర్వహించారు. ఇంటింటికి అక్షింతలను అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు,అయోధ్య ట్రస్ట్ మండల ఇంచార్జ్ గోవర్ధనగిరి ధీరజ్, సమ్మెట శ్రీకాంత్, కొండు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై గళమెత్తిన ప్రజాప్రతినిధులు

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట ఎపిపి మమత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మండల కార్యాలయంలో నిర్వహించారు. విద్యా, వైద్య, విద్యుత్, శిశు సంక్షేమ, పశు సంవర్ధక ,వివిధ శాఖల అధికారులు పాల్గొని గ్రామాలలో అందిస్తున్న సేవలను వివరించారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను అయా గ్రామాల సర్పంచ్ లు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కొరపల్లి గ్రామంలో మహిళా సంఘం గ్రూపులకు సంబంధించిన సుమారు 10 లక్షల పొదుపు డబ్బులను గ్రూపు సభ్యులకు తెలియకుండా సీఎ డ్రా చేసుకున్నారని ఎంపీటీసీ మమత సంబంధిత అధికారిని నిలదీసింది. త్వరలోనే ఆ డబ్బులు రికవరీ చేయాలని కోరారు. మహిళా గ్రూపులకు సంబంధించిన డబ్బులు సి ఏ డ్రా చేసింది వాస్తవమేనని సి ఎ ను తొలగించినట్లు చెప్పారు. త్వరలోనే డబ్బులు రికవరీ చేస్తామని తెలిపారు. అదేవిధంగా నాగంపేట గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో నాణ్యతలేని ఆహారాన్ని పిల్లలకు అందిస్తున్నారని గ్రామ సర్పంచ్ స్వాతి సంబందిత అధికారులను నిలదీశారు. ఇటీవల కుళ్ళిపోయిన కోడిగుడ్డు తిని బాలిక వాంతులు చేసుకోగా ఆసుపత్రికి తీసుకెళ్తే ఫుడ్ పాయిజన్ అయిదని డాక్టర్ చెప్పినట్లు చెప్పారు. సూపర్వైజర్, అధికారులు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించడం లేదని అధికారుల పర్యవేక్షణ కరువైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూస్తామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మమత మాట్లాడుతూ గ్రామ సర్పంచులు గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేశారని, కరోణ సమయంలో ప్రజలకు సేవను అందించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచులను ఎంపిటిసిలను శాల్వాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కల్పన, ఎంపీపీ మమత,మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ములంగూర్ లో ఇంటింటా తలంబ్రాలు వైభవం ఊరేగింపు...

**సూర్య, శంకరపట్నం**

శ్రీరాముల వారి తలంబ్రాలను అత్యంత భక్తిశ్రద్ధలతో గురువారం గ్రామంలో గ్రామ సర్పంచ్ మోరె అనూష శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా ఊరేగించి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అనుష శ్రీనివాస్ మాట్లాడారు.యూపీలోని అయోధ్య రామ్ జన్మభూమిలో రామ్ మందిరం నిర్మాణం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించుటకు దేశవ్యాప్తంగా శ్రీ సీతారాముల తలంబ్రాలను, కలశాలను, అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామ గ్రామాన అయోధ్యలోని శ్రీరామ ముందర నిర్మాణ తీర్థ ట్రస్ట్ యంలో గ్రామానికి చేరుకున్న తలంబ్రాలను కలశాన్ని గ్రామంలో గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామస్తులం గ్రామంలో ఊరేగించి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్టుపల్లి సింగిల్విండో చైర్మన్ పొద్దుటూరి సంజీవరెడ్డి, ఉప సర్పంచ్ వెంకన్న, పాలకవర్గ సభ్యులు దండు స్వరూప సమ్మయ్య, బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, మండల నాయకులు దాసర నరేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నేరెళ్ల సంతోష్ కుమార్, గ్రామస్తులు రాని రమేష్, అనిల్, శివాలయం పూజారి బంగి మఠం శివప్రసాద్, గ్రామస్తులు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ హిందీ దివస్

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం ఘన్ముకుల తెలంగాణ మోడల్ స్కూల్ లో బుధవారం ఘనంగా ప్రపంచ హిందీ దివస్ నిర్వహించి వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు హిందీ భాష యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఉపన్యాసాలు, కవితలు, పాటలు, స్కిట్ ప్రదర్శించడం జరిగింది. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేణుగోపాల రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక మంది మాట్లాడే భాషల్లో హిందీ మూడో స్థానంలో ఉందని, హిందీ జాతీయ భాషగా గుర్తింపు పొందిందని, దేశ సమైక్యత, సమగ్రతకు హిందీ భాష ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు భాషా ప్రావీణ్యత సాధిస్తే, సబ్జెక్టులలో ప్రావీణ్యతను సులువుగా సాధించవచ్చని, వీలైనన్ని ఎక్కువ భాషలు నేర్చుకుంటే జీవితంలో ఎదగవచ్చని, రాణించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హాఫీజుద్దీన్, సతీష్ కుమార్ పాల్గొన్నారు.



## డిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట మండలంలోని జిపఉపా కోరపల్లిలో బుధవారం డెమోక్రిటిక్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలండర్ ఆవిష్కరించారు. డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎ. నరహరి, జిల్లా ఉప కార్యదర్శి ఎ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎ. నరహరి మాట్లాడుతూ ఈ మధ్య రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత పాఠశాలల్లో ప్రవేశపెట్టిన "ఉన్నతి" కార్యక్రమం అశాస్త్రీయంగా ఉన్నదని, దీనివల్ల ఉపాద్యాయులకు అదనపు భారం పడటమే కాక విద్యా వ్యవస్థ కుంటు పడుతందని, "ఉన్నతి" కార్యక్రమాన్ని సమీక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏ. శ్రీనివాస్ మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు సత్వరమే చెల్లించాలిని, ప్రమోషన్లు ఇవ్వాలని, న్యాయ పరమైన సమస్యలు రాకుండా డీఎస్సీ నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎ. సదానందం, ఎం సమ్మయ్య, ఎ. రాజిరెడ్డి, ఇ. సదానందం, సురేష్, ప్రకాష్ పాల్గొన్నారు.

## ఎంవిఐ సిరాజ్ కు ఘన సన్మానం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించి పెద్దపల్లికి వెళ్తున్న ఎండి. సిరాజ్ ఉర్ రహమాన్ ను బుధవారం హుజురాబాద్ లారీ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన ఈ ప్రాంతంలో చేసిన సేవలు మరువలేని అని అన్నారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, అధ్యక్షులు ఎండి. సలీం, కార్యదర్శి మజీద్, ఉపాధ్యక్షులు జానీ, తిరుపతి, అహ్మద్, రషీద్, రాంప్రసాద్, రమేష్, మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య శ్రీరాముని అక్షింతల పంపిణీ

**సూర్య, హుజురాబాద్**



ఈనెల 22న అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం హుజురాబాద్ పట్టణంలో మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్యకు బిజెపి నాయకులు అయోధ్య రాముని అక్షింతలను అందజేశారు. ఈ సందర్భంగా అయోధ్య కరపత్రము అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వెంకట్ రెడ్డి, బిజెపి నాయకులు మాసాడి ముత్యం రావు, నల్ల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న తోటి మిత్రులు

**సూర్య, జమ్మికుంట రూరల్**



తమతో పాటు విద్యనభ్యసించిన తోటి మిత్రుడు కుక్కల మల్లేష్ ఇటీవల అకాల మరణం చెందగా ఆ కుటుంబానికి అండగా నిలిచి రూ. 30,500 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. వివరాల్లోకి వెళితే జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన కుక్కల మల్లేష్ ఇటీవల మృతి చెందాడు. బుధవారం 2003 - 2004 కు చెందిన ఎస్.ఎస్.సి స్నేహితులు 30,500 రూపాయలు జమ చేసి ఆ కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో కడవెరుగు శ్రీకాంత్, పింగిలి మహేందర్, రాగుల మహేందర్, తుమ్మల వినోద్, గరికంటి రాజేందర్, తాళ్లపల్లి రాజు, మునిగాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచార వ్యయ రేట్లు ఖరారు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థుల ఎన్నికల ప్రచార ఖర్చుల నమోదుకు సంబంధించిన వ్యయ రేట్లను ఖరారు చేసినట్లు అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. బుధవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రచార ఖర్చుల వారీగా రేట్ల ఖరారు అంశంపై సంబంధిత అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ సమీక్షించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల సమయంలో తమ ప్రచారం నిమిత్తం చేసే ఖర్చు వివరాలు ఎన్నికల కమీషన్ తరపున



నియమించబడిన అకౌంటింగ్ బృందాలు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రచార సమయంలో చేసే వివిధ కార్యక్రమాలలో వినియోగించే వివిధ పరికరాల రేట్లను ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు ప్రకారం ఎంపిక చేయడం జరిగిందని, ఇందులో ఉన్న అభ్యంతరాలు చర్చించి వాటిని సవరించి, తుది రేట్ల జాబితాను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.జే.పి. పార్టీ ప్రతినిధి పోల్సాని సంపత్ రావు, సిపిఐ(ఎం) పార్టీ ప్రతినిధి ఏ. ముత్యం రావు, బీఎస్పి పార్టీ ప్రతినిధి ఎన్. గోపాల్ యాదవ్, బి.ఆర్.ఎస్ పార్టీ ప్రతినిధి ఎస్. ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఆర్. ప్రశాంత్ తెదేపా పార్టీ ప్రతినిధి ఏ.తిరుపతి, ఎన్నికల డి.టి. ప్రవీణ్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పెద్దపల్లి మైనింగ్ ఎడి, మండల స్పెషల్ ఆఫీసర్ రావూరి సాయినాథ్ తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాల మేరకు లంచ్ లెర్న్ బుధవారం (ఎల్.ఎల్.బి) కార్యక్రమంలో భాగంగా ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో స్పెషల్ ఆఫీసర్ సాయినాథ్, సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు,సెక్రటరీ పెండ్లి రమ్య, హెచ్.ఎం వేగోళపు సదానందం ,ఉపాధ్యాయులు కలిసి భోజనం చేశారు. భోజనం గురించి వివరాలు సేకరించారు. విద్యార్థులతో ముచ్చటించారు.

## రక్తదానం చేసిన ప్రశాంత్

**సూర్య బోయినపల్లి**



బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా బుధవారం రోజు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం చేసిన బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు ఆరేపల్లి ప్రశాంత్. ఈ సందర్భంగా వీళ్ళ వెంకటేశ్వరరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మండల కేంద్రానికి శాశ్వత ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

**- బీఎస్పీ మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్.**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలంలోని మారుమూల గ్రామాల ప్రజలకు ఆధార్ కార్డు నమోదు కేంద్రం అందుబాటులో లేక ఇప్పుడున్న అన్ని రకాల అవసరాలకు ఆధార్ కీలకమైన సందర్భంలో నమోదు కేంద్రం లేక నాన రకాల అవస్థలు పడుతున్నారని కావున ప్రజల సౌకర్యార్థం వీర్నపల్లి మండల కేంద్రంలో శాశ్వత ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేయాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్ కోరడం జరిగింది. ఎల్లారెడ్డి పేట, జిల్లా కేంద్రానికి వెళ్లనిది ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు, కొత్త నమోదు ప్రక్రియ కావడం లేదని వృద్ధులు, వికలాంగులు,నిరక్షరాస్యులు అవస్థలు పడుతున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇసంపల్లి కొమురయ్య, గజ్జెల అశోక్, తడగొండ సాయిలు తదితరులు పాల్గొన్నారు.



## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి.

**- సిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి సాయిరెడ్డి**

**సూర్య - కథలాపూర్**

సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ (పాత పెన్షన్ విధానం)ను అమలు చేయాలని సి పి ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎం సాయి రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రలోని ఎం ఈ ఓ కార్యాలయంలో బుదవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్లు గా ప్రభుత్వ ఉద్యోగ - ఉపాధ్యాయులకు సి పి ఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అంతకుముందు ఎఫ్ ఎల్ ఎన్ మండల నోడల్ అధికారి లోకిని శ్రీనివాస్,స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ వెంకటేశం అధ్వర్యంలో సి పి ఎస్ 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సి పి ఎస్, ఓ పి ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ ఎల్ ఎన్ పథకాన్ని రద్దు చేయాలి

**- ఎం ఎ ఖాద్రి**

**సూర్య శంకరపట్నం**



ప్రభుత్వ ప్రవేశపెట్టిన ప్రాథమిక పాఠశాలల ఫండమెంటల్ లిటరేసి న్యూమరేసి నీ రద్దుచేసి ఉపాధ్యాయులు మనోవేదనలకు గురికాకుండా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులు గురువారం మండల ఇన్చార్జి విద్య అధికారి కి అవినీతి పత్రాన్ని అందజేసినట్లు ఉపాధ్యాయ సంఘం నాయకులు ఎం ఎ ఖాద్రి తెలిపారు.ఈ సందర్భంగా ఖాద్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధనలు చేస్తున్న ఉపాధ్యాయులకు ఎఫ్ ఎల్ ఎన్ పథకం ప్రవేశపెట్టడంతో తీవ్ర మనోవేదన గురవుతున్నారు దీంతో విద్యార్థులకు విద్యాబోధన చేయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వము పథకాన్ని రద్దు చేసి విద్యార్థులకు మెరుగైన బోధనలు ఉపాధ్యాయులు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకొని ఉపాధ్యాయుల ఇబ్బందులు తీర్చాలని మండల ఇన్చార్జి విద్యాధికారి కేతిరి వెంకట నరసింహారెడ్డికి ఓ వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు తదితరులు ఉన్నారు.

## ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

తెలంగాణ ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్) లో ప్రవేశాలకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని మల్యాల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ జె.శ్రీనివాస్ తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 12వ తేది నుంచి ఫిబ్రవరి 22 వరకు దరఖాస్తు చేసుకోవచ్చుని, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 7న నిర్వహిస్తామని తెలిపారు.ఆరో తరగతి విద్యార్థులకు ఉదయం 10 గంటల నుంచి 12 వరకు, 7వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు మధ్యాహ్నాం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరిక్ష నిర్వహిస్తామన్నారు. దరఖాస్తులకు జనరల్ విద్యార్థులకు రూ. 200, ఎస్సీ, ఎస్టీ ,బిసి, ఇతర విద్యార్థులకు రూ.125 అడ్మిషన్ ఫీజు ఉంటుందని తెలిపారు. హాల్ టికెట్లను ఆన్ లైన్ లో డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు ఈ నెంబర్ లో సంప్రదించాలని 9912287417 సూచించారు.

## మహిపాల్ రెడ్డి ని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య కొడిమ్యాల:01**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని సంద్రాలపల్లి గ్రామం లో మంగళవారం రోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోగూరి మహిపాల్ రెడ్డి తల్లి అనారోగ్యం తో మరణించింది. విశయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం రోజు మహిపాల్ రెడ్డి ఇంటికి వెళ్లి వారి తల్లి భౌతికాయాన్ని సందర్శించి పూల మాల వేసి వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అంతిమ యాత్ర లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలివేరి నారాయణ గౌడ్, మల్లిఖార్జున్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, సావనపల్లి రమేష్, గ్రామ సర్పంచ్ పద్మ మల్లేశం, పోలు శ్రీను, సత్యం పలువురు నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## వాహనాల పెండింగ్ ఛాలన్ల్ పై పోలీసులు స్పెషల్ డ్రైవ్..

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాలతో వాహనాల పెండింగ్ ఛాలన్ల్ పై పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించగా 30 పెండింగ్ ఛాలన్ల్ కట్టిపించరు, హెల్మెట్, నెంబర్ ప్లేట్, వాహన పత్రాలు లేని వాటికి ఫైన్ వేసినట్టు హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య తెలిపారు. ఇట్టి స్పెషల్ డ్రైవ్ లో పోలీస్ సిబ్బంది సరేష్ ,కోటి, హెూంగార్డ్ వాసుదేవరావు ఉన్నారు.

## సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా సహాయ కార్యదర్శిగా జాగిరి వెంకటేష్ గౌడ్

**సూర్య బోయినపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా సర్వాయి పాపన్న బోకు దెబ్బ జిల్లా సహాయ కార్యదర్శిగా జాగిరి వెంకటేష్ గౌడ్ ను నియామకం చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామి గౌడ్ ఒక ప్రకటనలో ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆన్ లైన్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి.

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులు చేసుకున్న దరఖాస్తులను ఆన్ లైన్ లో త్వరితగతిన పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ పేర్కొన్నారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించారు. దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసే సమయంలో తప్పులు దొర్లకుండా చూడాలని అధికారులకు అదనపు కలెక్టర్ అరుణశ్రీ సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ వేణుగోపాల్, తహసిల్దార్ జాహెద్ పాషా, ఎంపీడీవో రామ్మోహన చారి, ఎంపీ ఓ గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.



# ఫోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**సూర్య, ఇల్లందకుంట**

కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం స్నేహిత మొదటి దశ కార్యక్రమంలో భాగంగా ఇల్లందకుంట మండలంలోని స్థానిక ఉన్నత పాఠశాలలో ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థి విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, అదే విధంగా ఇంటర్నెట్ వాడకము ,సైబర్ క్రైమ్, డ్రగ్స్ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీ విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో విద్యార్థులకు ఫోక్సో చట్టం పైన అవగాహన కల్పించడం ప్రాథమిక ఉద్దేశం అని తెలుపుతూ ముఖ్యంగా బాలికలకు పాఠశాలలో, సమాజంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలో వివరించారు. ఈ కార్యక్రమ అధ్యక్షులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఈ సమస్యలకు పాఠశాల స్థాయిలో వివరించుటకు అబ్బాయిలకు కే జయప్రకాష్ , అమ్మాయిలకు శ్రీదేవిని ప్రత్యేకించి బాధ్యులు గా ఏర్పాటు చేయడం జరిగిందని తెలుపుతూ వారికి ఎప్పుడైనా మీ సమస్యలను వెంటనే తెలపాలని తద్వారా ఈ యొక్క స్నేహిత టీంకు సమాచారాన్ని చేరవేయడం జరుగుతుందని తెలిపారు. స్థానిక ఏఎస్ఐ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఏదైనా సమస్య వచ్చినప్పుడు ధైర్యంగా 1098, 100కు దయల్ చేయాలని తద్వారా మీ సమస్య పరిష్కారానికి మార్గము సుగమవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల నుండి ఐసిడిఎస్ సూపర్వైజర్ జి రమాదేవి , డాక్టర్ కుద్సియా మహ్విన్ మెడికల్ ఆఫీసర్ , ఏ ఈ వో తిరుపతి , సి ఆర్ పి పరమేశ్వర్,అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాఠశాల ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ విద్యార్థి విభాగం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గంగుల

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం కరీంనగర్ నగర అధ్యక్షులు బొంకూరి మోహన్ రూపొందించిన 2024 క్యాలెండర్ ను కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ మాట్లాడుతూ భారాస ప్రతిష్టకు విద్యార్థి నాయకులు నిరంతరం విద్యార్థుల పక్షాన విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తూ సమస్యలను పరిష్కరించే విధంగా ఉండాలని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం వెయ్యి కి పైగా గురుకులాలను ఏర్పాటు చేసి బడుగు బలహీన పేద విద్యార్థులకు విద్యను అందుబాటులో తేవడం కోసం విద్యా విధానంలో నూతన ఒరవడిని సృష్టించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ బీఆర్ఎస్ విద్యార్థి విభాగం కరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, కర్ర సూర్య శేఖర్, అశోక్ రెడ్డి, గాలిబ్ వేణు, మాడిశెట్టి అజయ్ కుమార్,జంగపెల్లి వినోద్,జక్కినపల్లి ప్రశాంత్,



కొంకటి మధు, మహేష్, బొంకూరి అశోక్, మెడిచేలిమి సాయిరాం, బెజ్జంకి దీపక్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి శాలివాహన యూత్ అధ్యక్షులుగా దాసారం రాకేష్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



వీర్నపల్లి కుమ్మర శాలివహన యూత్ ఆధ్వర్యంలో వీర్నపల్లి కుమ్మరి శాలివాహన యూత్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. యూత్ అధ్యక్షులు దాసరం రాకేష్, ఉపాధ్యక్షుడు అన్నారం అజయ్ కుమార్ , ప్రధాన కార్యదర్శిగా అన్నారం కిషోర్, కోశాధికారి సతీష్ అరవింద్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నిక తర్వాత అధ్యక్షులు మాట్లాడుతూ సంఘము అభివృద్ధి చేయడానికి కృషి చేస్తా నాపై నమ్మకం ఉంచి యూత్ అధ్యక్షులుగా గెలిపించినందుకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి, అనిల్ , ప్రవీణ్ ,రాకేష్, వికాస్, భాను, వినయ్, అక్షయ్ , ప్రకాష్, గణేష్ , యూత్ సభ్యులు పాల్గొన్నాడం జరిగింది.

## ఉన్నతితో విద్యార్థుల స్థాయిలో మార్పు

**సూర్య, హుజురాబాద్**



విద్యార్థుల అభ్యున్నతి కోసం ఉపాధ్యాయులు అనేక కార్యక్రమాలు చేపడతారని, ఉన్నతితో వారి విద్యా సామర్థ్య స్థాయి పెరుగుతుందని కోర్సు డైరెక్టర్ సమ్మిరెడ్డి, నోడల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి లు అన్నారు. బుధవారం హుజురాబాద్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హుజురాబాద్, సైదాపూర్ మండలాలలో పనిచేస్తున్న హైస్కూల్ కేజీబీవీ మోడల్ స్కూల్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు ఉన్నతి అనే కార్యక్రమం పై శిక్షణ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నతి లక్ష్యాలను ఆచరించి విద్యార్థుల ప్రగతికి ఉపాధ్యాయులు కృషి చేయాలని చెప్పారు. విద్యార్థులలో చదవడం, రాయడం పూర్వజ్ఞాన అంశాలను పరిశీలించడం, అభ్యాసన ఫలితాలను రాబట్టడం తదితర అంశాల పైన వివరించడం జరిగిందని అన్నారు. ఉన్నతి అనే కార్యక్రమం ద్వారా పాఠశాలలో సాంఘిక శాస్త్ర విషయాలను బోధిస్తున్న తీరుపై వారు సమీక్షించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ లు ఓరుగంటి తిరుపతి, పవన్ కుమార్, హుజురాబాద్, సైదాపూర్ మండలాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొండపోచమ్మ ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం కోరేం గ్రామంలోని శ్రీ కొండపోచమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకున్న చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. గంగాధర మండల ని కి చెందిన కాంగ్రెస్ నాయకులు పడాల రాజిరెడ్డి ,జాగీరపు శ్రీనివాస్ రెడ్డి ,శాసనసభ ఎన్నికల్లో మేడిపల్లి సత్యం గెలిస్తే కొండపోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకుంటామని మొక్కిన సందర్భంగా బుధవారం పోచమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం . కాంగ్రెస్ మండల అధ్యక్షులు రమణారెడ్డి, చొప్పదండి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఒడ్డే ఓబన్న జయంతినీ విజయవంతం చేయాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జనవరి 11న గురువారం నిర్వహించే ఒడ్డె ఓబన్న జయంతి ఉత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జే.రంగారెడ్డి బుధవారం తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ బీసీ సంఘం నాయకులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ఒడ్డె ఓబన్న జయంతి ఉత్సవాన్ని విజయవంతం చేయాలని జే. రంగారెడ్డి పేర్కొన్నారు.

## ఎస్ఐ శ్రీధర్ కి సన్మానం

**సూర్య, వీణవంక**



ఇటీవల బదిలీలో భాగంగా వీణవంక మండలానికి ఎస్ఐ శ్రీధర్ నియామక మయ్యారు. ఈ సందర్భంగా బుధ వారం వీణవంక గ్రామ సర్పంచ్ నీలా కుమారస్వామి, ఉప సర్పంచ్ భాను చందర్, సింగిల్ విండో డైరెక్టర్ రాములు, వార్డు సభ్యులు తాళ్లపల్లి మహేష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకుడు పున్నం చందర్, గెల్లు కొమురయ్య, శ్రీకాంత్, ఆనందం రాజమల్లు, శ్రీనివాస్, రాధాకృష్ణ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు.

## ట్రాఫిక్ చలాన్ల గడువు పెంపు.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ట్రాఫిక్ చలాన్లపై తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన డిస్కౌంట్ ఆఫర్ గడువు బుధవారం తో ముగియనుండగా తాజాగా ప్రభుత్వ%శీ% మరింత గడువు పెంచింది. గత డిసెంబర్ 26 నుంచి పెండింగ్ చలాన్లను క్లియర్ చేసుకునేందుకు ప్రభుత్వం రాయితీ కల్పించింది. ఎక్కువ మంది వాహనదారులు ఈ-చలాన్ సైట్ ఓపెన్ చేయడంతో సర్వర్ సమస్య తలెత్తడంతో చలాన్లు కట్టేందుకు ఎక్కువ సమయం పడుతోంది. దీంతో ఈ గడువును మరో వారం రోజుల పాటు పొడిగించినట్లు అధికారులు తెలిపారు.

## గోల్డెన్ టెంపుల్ చేరుకున్న శబరిమల యాత్ర భక్తులు

**సూర్య పెద్దపల్లి**



అయ్యప్ప స్వాముల,భక్తుల బస్ యాత్ర బుధవారం శ్రీపురం గోల్డెన్ టెంపుల్ కు చేరుకుంది. గోదావరిఖని గౌతమి నగర అయ్యప్ప స్వామి టెంపుల్ నుంచి సోమవారం బస్సు యాత్రకు బయలుదేరి బుధవారం గోల్డెన్ టెంపుల్ కు చేరుకున్నారు.గురువారం అరుణాచలం భవాని మీదుగా బస్ యాత్ర పంబ చేరుకొనున్నట్లు గురు స్వామి అమ్మ రాజు తెలిపారు. ఈనెల 18 న తిరిగి గోదావరిఖని చెరుకొనున్నట్లు తెలిపారు. అయ్యప్ప స్వాములు బస్ యాత్ర విజయవంతంగా జరుగుతుండగా స్వాములు ఆనందం వ్యక్తం చేశారు.ఈ యాత్రలో మిట్టపల్లి కిషోర్ స్వామి,నవీన్ స్వామి, శ్రీకాంత్ స్వామి, శ్రావణ్ స్వాములతో పాటు 50 మంది శబరిమల దీక్షపరులు పాల్గొన్నారు.

## గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**- 35 వేల విలువగల గంజాయి స్వాధీనం**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



గంజాయిని తరలిస్తున్న సమాచారం అందడంతో అప్రమత్తమైన పోలీసులు గంజాయిని సరఫరా చేస్తున్న ఒక వ్యక్తినీ అరెస్టు చేసి అతని వద్ద నుండి 1.7 కేజీ 35 వేల రూపాయల విలువ కలిగిన గంజాయి స్వాధీనం చేసుకుని వ్యక్తిని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం సాయంత్రం ఆరు గంటల సమయంలో ఒక వ్యక్తి నిషేధిత గంజాయి రవాణా చేస్తున్నట్లు సమాచారం రాగా వెంటనే ఎస్ఐ సతీష్ పోలీస్ సిబ్బందితో పెగడపల్లి బస్టాండ్ వద్ద వేచివున్న వ్యక్తి అనుమానాస్పదంగా కనిపిం చగా వెంటనే అతని వద్దకు వెళ్లి అతని హ్యాండ్ బ్యాగ్ తనిఖీ చేసి చూడగా అందులో 1.720 కిలోల గంజాయి పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. పెగడపల్లి మండలం వెంగళాయపేట గ్రామానికి చెందిన రాగల్ల వంశీ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని గంజాయి, 2 సెల్ ఫోన్స్ స్వాధీనం పరుచుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నేరస్తున్ని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన మల్యాల సిఐ బి .కోటేశ్వర్,పెగడపల్లి ఎస్సై సిహెచ్ సతీష్, ASI సత్తయ్య, తిరుపతి, సంపత్, ఉదయ్, మహేష్, ప్రవీణ్ లను జిల్లా పోలీస్ ఉన్నతాదికారులు అభినందించారు.

## రజక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం ధర్మారంలో రజక సంఘం అధ్యక్షుడు గా దుంపటి అంజయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రధానోపాధ్యాయులు లాక్యా సేవలు అభినందనీయం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం ఎన్గల్ ప్రాథమిక పాఠశాలో ప్రధానోపాధ్యాయులు గా పనిచేసిన లాకవత్ లాక్యా సేవలు అభినందనీయమని గ్రామ సర్పంచి లింగంపల్లి సత్తయ్య అన్నారు, లాక్య చెక్కపల్లి పాఠశాలకు బదిలీపై వెళ్లగా బుధవారం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్పంచ్ సత్తయ్య మాట్లాడుతూ ఎనగల్ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రధానోపాధ్యాయులు లాక్య ఎంతగానో కృషి చేశారన్నారు, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి కృషి చేశారన్నారు, 10 సంవత్సరాలు ఒకే గ్రామంలో పనిచేయడం అభినందనీయమన్నారు, ఈ సందర్భంగా లాక్యను శాలువాతో సన్మానించి మెమొంటో అందజేశారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పులి మంజుల మనోహర్, విద్యా కమిటీ ఛైర్మెన్ కుసుంబ జనార్ధన్ నాయకులు ఏసు, ప్రసాద్, గడ్డం దేవయ్య, లాండేతిరుపతి ప్రధానోపాధ్యాయులు గుర్రం కృష్ణారెడ్డి, నరేందర్,ఉపాధ్యాయులు యాదగిరి ,వంగ.తిరుపతి, శ్రీలత,జమున,సంఘవి,అనూష తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ భూసేకరణ పై సమీక్షించిన కలెక్టర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



సింగరేణి పరిధిలో ఉన్న పెండింగ్ భూసేకరణ అంశంపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సంబంధిత అధికారులతో బుధవారం కలెక్టరేట్ లో కలెక్టర్ ముజామిల్ ఖాన్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రామగుండం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, సింగరేణి జనరల్ మేనేజర్ లు ఆర్జి1 సి.హెచ్. శ్రీనివాస్, ఆర్జి 2 సూర్య నారాయణ, ఆర్జి 3 సుధాకర్ రావు, మంథని డివిజన్ పరిపాలన అధికారి తూము రవీందర్, ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, రామగిరి తహసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మర శాలివహన సంఘము ఏర్పాటు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి కుమ్మర శాలివహన సంఘము ఆధ్వర్యంలో వీర్నపల్లి కుమ్మరి సంఘాల అధ్యక్షులు దాసరం శంకర్, ఉపాధ్యక్షులు గొల్లపల్లి ఎల్లం, ప్రధాన కార్యదర్శి అన్నారం శ్రీనివాస్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. యూత్ అధ్యక్షులు దాసరం రాకేష్, ఉపాధ్యక్షుడు అన్నారం అజయ్ కుమార్ ,ప్రధాన కార్యదర్శిగా అన్నారం కిషోర్ ,కోశాధికారి సతీష్, అరవింద్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నిక తర్వాత అధ్యక్షులు మాట్లాడుతూ సంఘము అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జనార్దన్, నారాయణ, లక్ష్మణ్, శ్రీనివాస్, శేఖర్, బద్రి ,రాజు ,రాజేష్, నర్సయ్య, ముత్యం, శంకర్, అంజయ్య ,ప్రవీణ్, కుమ్మరి సంఘము, యూత్ సభ్యులు పాల్గొన్నాడం జరిగింది.

## జగిత్యాలలో ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయాన్ని ప్రారంభించండి

**- కేంద్ర మంత్రికి లేఖ రాసిన ఎంపీ ధర్మపురి అర్వింద్**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీ అర్వింద్,కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జయశంకర్ కి బుధవారం లేఖ రాశారు. ఈ సందర్భంగా ఎంపీ లేఖ ద్వారా జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను మంత్రికి తెలియజేశారు. జగిత్యాల, పరిసర ప్రాంతాల్లో గణనీయమైన జనాభా ఉందని, వారు ఉపాధి, ఉన్నత చదువులు, ఇతర ప్రయోజనాల కొరకు తరచుగా గల్ఫ్ దేశాలకు వెళ్తారని, ఇక్కడ ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయం లేకపోవడంతో నిజామాబాద్ లేదా కరీంనగర్ కి వెళ్లి సేవలు వినియోగించుకుంటున్నారని, దీనివల్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని లేఖలో ప్రస్తావించారు. పాస్ పోర్ట్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే జగిత్యాల పరిసర ప్రాంతాల ప్రజలకు సౌకర్యవంతంగా ఉండడమే గాక, ప్రభుత్వం అందిస్తున్న కీలక సేవలు మరింత అందుబాటులో ఉంటాయని ఆయన లేఖలో వివరించారు. తమ విజ్ఞప్తికి మంత్రి దృష్టికి తీసుకెళ్లి, జగిత్యాల జిల్లాలో పాస్ పోర్ట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు చొరవ చూపిన ఎంపీ అర్వింద్ కు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## గల్ఫ్ ఏజెంట్ అరెస్ట్, రిమాండ్ కు తరలింపు

**సూర్య కోనరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలానికి చెందిన యువకులను దుబాయ్ పంపిస్తానని మోసం చేసిన గల్ఫ్ ఏజెంట్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు కోనరావుపేటఎస్.ఐ ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ....కోనరావుపేట మండలం లోని నిమ్మపల్లి కి చెందిన దొంతరవేని మహేష్,విక్కుర్తి రాజు లను రు ద్రంగి మండల కేంద్రానికి బాలాజీ ట్రావెల్ యజమాని దరావత్ విట్టల్ దుబాయ్ కి పంపిస్తానని వారి వద్ద నుండి రెండు లక్షల రూపాయలు వసూలు చేసి,దుబాయ్ పంపకుండా, నకిలీ విజా ఇచ్చి మోసం చేశాడని యువకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేస్ నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.